ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

విద్యలు ధరించుటకు సిద్ధంగా వున్న దుస్తులు
బాబానూట్ - ఫ్రాక్స్
బెల్ బాటమ్ సెట్స్ - లుంగీ సెట్స్
ఒక పర్యాయం విచ్చేయండి
బూల్‌చంద్ అండ్ కంపెనీ
ఆబిడ్స్ రోడ్, హైదరాబాద్ ఫోన్ : 41233
Khan & Sons

సంపుటి: 12 సంచిక 314 | సికింద్రాబాద్ | 21—8—1972 | సోమవారం * | 6 పేజీలు : 16 పైసలు (Inclusive of Excise Duty)

అనావృష్టి పరిస్థితి పరిశీలనకై జిల్లాలలో మంత్రుల పర్యటనలు

వారంలోగా నివేదికలకై ముఖ్యమంత్రి ఆదేశం

దుస్థితిని కేంద్రానికి వివరించడానికై ఢిల్లీకి పి. వి. నరసింహారావు పయనం

హైదరాబాదు, ఆగస్టు 20 యు ఎస్ ఐ

రాష్ట్రంలో అనావృష్టివలన ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికి పర్యటనలు జరిపి ఆగస్టు 27నాడు తనకునివేదికలు అందజేయాలని ముఖ్యమంత్రి శ్రీపి వి నరసింహారావు నేడు తన మంత్రివర్గ అనుచరులను ఆదేశించారు.

అప్పటికప్పుడు ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రిపై ఆదేశమిచ్చారు

కృష్ణాజిల్లాలో పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీఎం వి కృష్ణారావు తెలియజేసిన తర్వాతి ముఖ్యమంత్రి అప్పటికప్పుడు మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసారు.

అవసర సందర్భాలలో తక్షణ సహాయం అందజేయడానికిఅందుబాటులోఉన్న నిధులు వినియోగించాలని అక్కడికక్కడి కలెక్టర్లను ఆదేశించాలనికూడామంత్రులను ముఖ్యమంత్రి కోరారు.

అనావృష్టివలన ఏర్పడిన తీవ్ర పరిస్థితిని ఎదుర్కోవడానికి అవసరపు నిధులు విడుదల చేయడానికికూడా ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది అనావృష్టి నివారణ చర్యలకై కేంద్రం ఇదివరకు మంజూరుచేసిన 8 కోట్ల 50 లక్షలు కాక అవసరంగా మరికొంత డబ్బు లభించగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

మంచినీటి సౌకర్యం, ఆహార ధాన్యాల అవసరత, పశుగ్రాసం విత్తులకోసం తక్షణ సహాయం మంజూరు చేయవలసిన అవసరాన్ని గూర్చి ముఖ్యమంత్రి తన అనుచరులకు వివరించారు. పరిస్థితి తీవ్రంగా ఉన్నచోట వ్యవసాయ కార్మికులకు పని కల్పించడానికి కలెక్టర్లకు ఉత్తర్వులీయవచ్చునని కూడా ముఖ్యమంత్రి మంత్రులకు చెప్పారు.

మంత్రివర్గ సమావేశం మామూలుగా 31 తే ఆగస్టు 24న జరుగవలసింది ఇప్పుడు ఆగస్టు 29న జరుగుతుంది. మంత్రివర్గ సమావేశానికిముందే మంత్రుల నివేదికలు సిద్ధమవుతాయి.

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర పరిస్థితిని కేంద్రానికి తెలియజేయడానికి ముఖ్యమంత్రి ఇవాళ ఢిల్లీకి వెళ్తున్నారు,

ట్రిచూర్ సమీపాన దేవాలయం, కేథలిక్ చర్చిలపై దాడి

ట్రిచూర్, ఆగస్టు 20 (యు. ఎస్. ఐ)

ఇక్కడకు సమీపంలోని ఇరాపు ఎస్టగల ఒక దేవాలయంపైన, కేథలిక్ చర్చిపైన కొందరు గత రాత్రి దాడి జరిపినట్లు తెలిసింది

దేవాలయంలోని విగ్రహానికి అలంకరించి ఉన్న కొన్ని నగలు కనబడుట లేదని తెలిసి ది

సెయింట్ థెరిసా కేథలిక్ చర్చిలోని సిలువను కొట్టి వస్తువులను దాడిచేసిన వారు ధ్వంసం చేసారు

లోక్‌సభ మాజీ సభ్యుడు సూర్యనారాయణ మూర్తి అస్తమయం

విశాఖపట్టణం, ఆగస్టు 20 (యు ఎస్.ఐ)

లోక్‌సభ మాజీ సభ్యుడు శ్రీ మిన్నుల సూర్యనారాయణమూర్తి గతరాత్రిఇక్కడ పృతిచెందారు. కొంతకాలంగా ఆయన అస్వస్థులుగాఉన్నారు.

ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా అనకాపల్లి నియోజకవర్గంనుండి మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

విశ్రాంతికొరకై నేడు ముజీబ్ జెనీవాకు పయనం

లండన్, ఆగస్టు 20

ఇటీవల ఇక్కడ శస్త్రచికిత్సచేసుకొన్న బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్ 10 రోజులపాటు విశ్రాంతికై రేపు జెనీవాకు వెడుతున్నారు.

భార్య, తన స్వంత వైద్యుడు తదితర పరివారం ప్రత్యేక విమానంలో ఆయన వెంట వెడతారు.

ఆదివారంనాడు నగరానికి వచ్చిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు సికింద్రాబాద్ స్టేషన్‌వద్ద స్వాగతం మిచ్చినప్పటి దృశ్యం.

నెలరోజుల మకాంపై రాష్ట్రపతినగరానికిరాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

రాష్ట్రపతి వి వి గిరి నేడు ఉదయం ఢిల్లీనుండి ప్రత్యేక రైలులో ఇక్కడికి వచ్చారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రాష్ట్రపతికి హార్దికమైన స్వాగతాన్ని ఇచ్చారు. గవర్నర్ కుంకూబాయి దేశాయి, ముఖ్యమంత్రి పి వి నరసింహారావు మంత్రివర్గ సభ్యులు, శాసనసభ్యులు అధికారులు, అనధికారులు స్వాగతం చెప్పారు

రాష్ట్రపతి సమాజ్ఞాన మందస్మిత వదనంతో రైలునుండి దిగగానే గవర్నర్, ముఖ్యమంత్రి పూలమాలలువేశారు. శ్రీమతి సరస్వతి గిరికి పుష్పగుచ్ఛాలను అందించారు. రాష్ట్రపతి అభినందనలను అందుకున్నతర్వాత నేడుగా రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్రపతి నెలరోజులుంటారు.

రాష్ట్రపతికి స్వాగతం చెప్పినవారిలో ఆరవ ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షులు కాసు బ్రహ్మానందరెడ్డి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వి.కె రావు, ఐ.జి.పి. కల్యాణరావు, బ్రిగేడియర్ ఎం. కె బాలదండన్, విమాన, నౌకాదళ ప్రతినిధులు, దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ కొలి ఉన్నారు.

రాష్ట్రపతి వచ్చేనెల 16వ తేదీన ఇక్కడినుండి ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్తారు.

అరవింద మహర్షిపై ప్రచురించిన గ్రంథాలు రాష్ట్రపతికి బహూకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 20

శ్రీఅరవింద మహర్షి శతజయంత్యుత్సవాల సందర్భంగా రేడియో సమాచారశాఖ తాలూకు ప్రచురణల విభాగం వారు శ్రీమహర్షి జీవితంపై ప్రచురించిన ఘూడు పుస్తకాలను సమాచారసహాయమంత్రి శ్రీఐ కె గుజ్రాల్ ఈనేల ఇక్కడ రాష్ట్రపతి శ్రీవి వి గిరికి బహూకరించారు

శ్రీఅరవిందమహర్షి జీవితాన్ని వివరించే అరుదైన ఛాయాచిత్రాలతో కూర్చిన ఒక పుస్తకం వీటిలోఉన్నది ఈ పుస్తకానికి రాష్ట్రపతి శ్రీవి వి గిరి "పీఠిక" వ్రాశారు రెండవ పుస్తకాన్ని శ్రీమతిప్రమీలా సేథీ సందీప్‌కుమార్ వ్రాశారు. ఆంగ్లంలో వ్రాయబడిన ఈపుస్తకంలో ఆమె శ్రీమహర్షిజీవిత చరిత్రను బాలలకోసం తేలిక భాషలో వివరించారు. మూడవపుస్తకం "శ్రీఅరవిందయన్"

47లక్షల వ్యయంతో మచిలీపట్నం పోర్టు అభివృద్ధి కార్యక్రమాలు

మచిలీపట్నం, ఆగస్టు 20 (పి.టి.ఐ)

మచిలీపట్నం పోర్టు అభివృద్ధికై వర్తమాన సంవత్సరంలో 47లక్షలు ఖర్చుతో పథకాలు అమలుజరుగుతున్నాయి దీనికి తోడుగా మరో 3లక్షల వ్యయంతో 25 బోట్లను నమ్మద మధ్యలో చేపలు పట్టేందుకు అనువుగా తయారు చేస్తున్నారు.

కృష్ణాజిల్లా వాణిజ్యమండలి అధ్యక్షుడు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ కంట్రోలర్ కల్నల్ డి. శామీ గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో పై విషయం చెప్పారు.

బంగ్లాదేశ్‌కు సమితి సభ్యత్వం సమస్య

వోటింగ్ గురించి భద్రతా మండలిలో భిన్నాభిప్రాయాలు

ఐక్యరాజ్య సమితి, ఆగస్టు 20 (ఎ పి)

ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికై బంగ్లాదేశ్ పెట్టుకున్న దరఖాస్తుపై యిప్పుడే వోటింగ్ జరపవలసి లేకపోతే ఓటోను నివారించే నిమిత్తం వోటింగ్‌ను వాయిదా వేయడమా అనే విషయంలో భద్రతా మండలి సభ్యులమధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తున్నది

బంగ్లాదేశ్ దరఖాస్తుపై భద్రతామండలి తీసుకోవలసినచర్య గురించి సిఫార్సు చేయడానికి నూతనదరఖాస్తుల పరిశీలక సంఘం హోదాలో భద్రతామండలి సభ్యులు అందరూ లేక మధ్యాహ్నం యిష్టాగోష్ఠి సమావేశం జరుపుతారు.

ఇప్పుడే వోటింగ్‌కు సిఫార్సు చెయ్యాలని అధమపక్షం నలుగురు సభ్యులు వాదిస్తున్నారని వోటింగ్‌ను నిరవధికంగా వాయిదా వెయ్యాలని మరి నలుగురు వాదిస్తున్నారని వోత్యవరాలవారు చెప్పారు తాత్కాలికంగా వాయిదా వెయ్యడానికి యితరులు సుముఖంగా ఉన్నారు

ప్రతిపాదన నెగ్గడానికి అధమం తొమ్మిదోట్లు రావాలి

సమితి సభ్యత్వం పొందడానికి మొదట భద్రతామండలి సిఫార్సు చెయ్యాలి ఆ సిఫార్సును జనరల్ అసెంబ్లీ ఆమోదించిన మీదట సమితిలో సభ్యత్వం లభించింది

హిందూపత్రికపై పరువు నష్టం కేసు కొట్టివేత

కలకత్తా, ఆగస్టు 20 (యు ఎస్. ఐ)

మద్రాసు హిందూ పత్రికపై కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ నాయకుడు జ్యోతిబసుయిదు కేసిన పరువు నష్టం కేసును కలకత్తా ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు హైకోర్టు నేడు కొట్టివేశారు.

హిందూ పత్రికపై ఈ కేసులో అభియోగాన్ని నమోదు చేయడానికి తగిన ఆధారాలు ఏవీ కాన్పించడం లేదని అందువల్ల హిందూపత్రిక సంపాదకుడు జి కస్తూరి, మేనేజింగ్ ఎడిటర్ జి సరసింహం ముద్రపకుడు ప్రచురణకర్త గోపాలన్‌కలకత్తాలోని హిందూపత్రిక ప్రతినిధిపై కేసును కొట్టివేస్తున్నట్టు న్యాయస్థానం తీర్పులో అభిప్రాయం పడినది.

1969 ఫిబ్రవరి 20వ తేదీన యీ పత్రికలో ప్రచురితమైన వార్తపై కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ నాయకుడు కోర్టులో ఈ కేసు వేశారు.

ప్రధాని ఇందిరతో రంగా సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి టి ఐ)

ఇటీవల కాంగ్రెసులో చేరిన శ్రీ ఎన్ జి రంగా నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

కాంగ్రెసులో చేరిన తర్వాత ఆయన రాజధానికి రావడం ఇదే ప్రథమం.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకై తక్షణ పథకాల అమలు

రాష్ట్రాలకు ఎక్కువ స్వేచ్ఛ ఇస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు ఎస్.ఐ)

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకై రూపొందించిన తక్షణకార్యక్రమాన్ని సమర్థంగా అమలుపరచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసుకున్నది 1972-73సంవత్సరానికై రాష్ట్రాలకు కొత్త ఆదేశాలను పంపినది

పెక్కు రాష్ట్రాలలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడటం, మరికొన్ని రాష్ట్రాలలో అతివృష్టివల్ల వరదలు రావడంద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించినది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఈ పథకాలలో మార్పులు చేసి త్వరితగతిన అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి అధికారాలను ఇచ్చినది

కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు జారీచేసిన కొత్త ఆదేశసూత్రాలను అనుసరించి 1972-73లో చేపట్టదలచిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసుకొనవచ్చును కేంద్రం నిర్ణయించిన సమానాలో రాష్ట్ర ప్రభుత్వాలు తాము అమలుపరచే పథకాల వివరాలను కేంద్రానికి అందిచాలును

1972-73 సంవత్సరానికై కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధికల్పన పథకాలకు 49 కోట్ల 96 లక్షల 60వేలను ప్రత్యేకించినది దీనిలో 48 కోట్ల 46 లక్షల 50 వేలను వివిధ రాష్ట్రాలకు కేంద్రపాలితాలకు నిర్దేశించారు దీనిలో నాలుగవ వంతు నిధులను విడుదల చేశారు కూడా

గ్రామీణ ప్రాంతాలలో 15 నుండి 59 సంవత్సరాలలోపు వయస్కులకు వారికి కాయికపనం పనులు కల్పించడానికై ఒక కోటి 50 లక్షల రూపాయలను కేటాయించారు. పదిహేను రాష్ట్రాలు ఈ కార్యక్రమాన్ని వచ్చే నవంబర్‌నుండి అమలు పరుస్తాయి. రాష్ట్రాలు అమలుపరచే ఈ పథకాలపై పర్యవేక్షక సిబ్బందికి గాను శాతం నిధులను ఖర్చుపెట్టడానికి కేంద్రం అనుమతించినది.

ఈ కార్యక్రమం కింద 20 వేలకన్నా తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులను చేపట్టాలి కూలీకి సిద్ధితరేట్లలోకూలీలను చెల్లించుతారు

1971 ఏప్రిల్‌లో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకై తక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు 1971-72లో 5కోట్ల 75 మందికి 50కోట్ల వ్యయంతో పనికల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినది.

రాష్ట్రాలు కేంద్ర ప్రాంతాలనుండి అందిన సమాచారాన్ని అనుసరించి 1971-72లో 8 కోట్ల 8 లక్షల 20 వేల మందికి పనికల్పించారు. 32కోట్ల 37 లక్షలను ఖర్చుపెట్టారు

పనిచేయగల ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పన

దేశంమొత్తంపై 15జిల్లాలలో ప్రయోగాత్మక పథకం

మద్రాసు, ఆగస్టు 20 (పి టి ఐ)

పదిహేనునుండి 59 సంవత్సరాలలోపు వయస్సులో ఉండి, పని అవసరమైన వారందరికీ ఉపాధికల్పించడానికై ప్రయోగాత్మక పథకాన్ని దేశం మొత్తంమీద 15 జిల్లాలలో వచ్చే నవంబర్ నుండి అమలు పరుస్తారు

కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ పైవివరాలన్ని వెల్లడి చేశారు అసలు ఉపాధిలేని వారెందరు పూర్తికాలపు ఉపాధిలేని వారెందరు వారికి ఏ పద్ధతిలో ఉపాధికల్పించడం అనే విషయంపై వివరంగా పరిశీలన జరుపుతారనీ, దారిద్ర్య నిర్మూలనకు ప్రాధాన్యం యిచ్చే ఐదవ ప్రణాళికా కార్యక్రమాలను రూపొందించడంలో యీ పరిశీలన తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

ప్రయోగాత్మక పథకంకింద ఒక్కొక్క జిల్లాకు పది లక్షల రూపాయల వంతున వచ్చే సంవత్సరంలో ఒకటిన్నర కోటి రూపాయలు ఖర్చు చేస్తారు.

దేశంలో 15వ వంతు ప్రజలను వధిస్తానని మొరాకోరాజు బెదరింపు

రబాత్, ఆగస్టు 20 (ఎ ఎఫ్ పి)

తన రాజ్యాధికారాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైతే మూడవవంతు వ్యక్తి లేదులవధకు ఆదేశించవలసిన మొరాకో రాజు హసన్ నేడు పౌరప్రతిపక్షాలు రాజకీయ పార్టీలను ఆయన నిశితంగా విమర్శించారు.

జనాభాలో పదిలక్షలైన రెండు వంతులు దాటిని కాపాడడానికై ప్రమాదకారులైన మిగిలిన 15వ వంతును వధించాలనే" తన వంతులున్నాయాన్ని అనుసరించగలనని ఆయన బెదరించారు

గత బుధవారంనాడు విమానికదళం తిరుగుబాటు జరిపి తాను పయనిస్తున్న విమానంపై కాల్పులు జరిపిన అనంతరం ఆయన ప్రకటన చేయడానికిడే ప్రభుత్వం అస్థిరమైన రాజకీయపార్టీలే సైనిక తిరుగుబాటుకు కారణమని ఆయన ఆరోపించారు

రెండవ రోజు కూడా ఢిల్లీ పోలీసులతో ప్రదర్శకుల ఘర్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు ఎస్.ఐ)

హోమ్‌గార్డుదళం ఆఫీసర్ ఓంకార సింగ్‌ను పోలీసులు "హత్యచేశారని" నిరసన ప్రదర్శకులు రెచ్చిపోవడంతో నిన్న దౌర్జన్యకాండచెలరేగిన షాహద్‌దరాలో జన సమూహానికి, పోలీసులకు మధ్య నేడు రెండవరోజు సంభవించిన ఘర్షణలలో 30 మందికిపైగా గాయపడ్డారు

కోపావేశంలోనున్న ప్రదర్శకులను చెదరగొట్టడానికై పోలీసులు రెండు ప్రదేశాలలో నలభై రౌండ్లకుపైగా బాష్పవాయువు గోళాలను ప్రయోగించారు

నిగంబోధ్‌ఘాట్‌వద్ద ఓంకార సింగ్ అంత్యక్రియలకు హాజరైన జనం పోలీసులపై రాళ్లుదుప్పడంతో గొడవ పెరిగింది ప్రదర్శకులు బస్సులనుకూడా రాళ్లుదుప్పారని పోలీసులు చెప్పారు. దౌర్జన్య చర్యలకు దిగిన ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు

శాంతిభద్రతల రక్షణకై గస్తీ తిరుగుతున్న పోలీసులపై రాళ్లుదుప్పుతున్న జన సమూహాన్ని చెదరగొట్టడానికి మరోసారి బాష్పవాయువు ప్రయోగించారని పోలీసు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు

నేటి ఘర్షణలో గాయపడిన వారిలో పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు, మరి పన్నెండు మంది పోలీసులు ఉన్నారు

నేటి సంఘటనల సందర్భంగా ఐదుగురిని పోలీసులునిర్బంధంలోకితీసుకున్నారు

ప్రదర్శకులు నేటి సాయంత్రం అసెంబ్లీ సబ్‌జైల్‌స్క్వేర్ యింటికి సమీపించారని పోలీసులు చెప్పారు

పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని తెలుస్తున్నారు షాహదారాలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయి.

నక్సలైట్ కుట్రకేసు:

న్యాయస్థానం తరలింపు ప్రతిపాదనపై చీఫ్ జస్టిస్‌కు మెమొరాండం

విశాఖపట్నం, ఆగస్టు 20 (పి.టి ఐ.)

విశాఖపట్నంజిల్లా జైలులోని మూడు వందలమంది నక్సలైట్లు తమపై న్యాయ విచారణకై న్యాయస్థానాన్ని విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు మార్చవద్దనికోరుతూ పంపిన విజ్ఞాపన పత్రాన్ని నేడు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు సమర్పించారు

ప్రొసిక్యూషన్‌అధికారులు నక్సలైట్లపై విచారణకు న్యాయస్థానాన్ని హైదరాబాదుకు మార్చాలని కోరినట్లు తెలుస్తున్నది.

మరణశిక్ష విధింపునకు గురియైన కమలిక విడివడ్‌పై సంతకం చేయటానికి ఇష్టపడని పట్నాయక్‌కూడా ఈ విజ్ఞాపన పత్రంపై సంతకం చేశారు.

తమ కేసులను సత్వరంగా విచారణ చేయటానికై మరో ఐదుగురు ప్రత్యేక సెషన్స్ జడ్జీలను కూడా నియోగించాలని జెనీవా ఒప్పందం ప్రకారం తమకు జైళ్లలో తగు సౌకర్యాలు కల్పించాలని కూడా వారా మెమొరాండంలో కోరారు.

న్యాయ స్థానాన్ని విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు మార్చినట్లయితే తమ బంధువులు తమను కలుసుకొనటానికై ఎంతో ఖర్చుభరించి దూరాన ఉన్న హైదరాబాద్ రావలానికై ప్రయత్నపడవలసి యుండుదనికు కూడా వారా మెమొరాండంలో తెలియజేశారు.

చైనాలో అధికారులు, నాయకుల సైద్ధాంతిక శిక్షణ శిబిరాలు

పెకింగ్, ఆగస్టు 20 (ఎ పి)

చైర్మన్ మావో ప్రవచించిన తరహాలో కమ్యూనిస్టుతత్వం శాశ్వతంగా కొనసాగేట్టుగా చేయడానికి తలపెట్టిన విస్తృత యంత్రాంగంలో ప్రధానమైన కేంద్రం పెకింగ్ నగర శివార్లలో ఉన్నది. దానిని "మే నెపను కేడర్స్ కాంప్" అంటారు.

వర్గ పోరాటం అవిచ్ఛిన్నంగా సాగించవలసిన ఆవశ్యకత గురించి ప్రభుత్వాధికారులు, కమ్యూనిస్టుపార్టి సభ్యులు అధ్యాపకులు, సైద్ధాంతికంగా ప్రతికూల ధోరణులు ప్రదర్శించేవారి అధ్యయానాలకీ, పునశ్చరణకు ఈలాంటి శిక్షణాలు దేశమంతటా వేలసంఖ్యలో నెలకొన్నారు

సమాజంలో ఎప్పటికప్పుడు కొత్తవర్గాలు, ఉద్భవిస్తుంటాయనీ, వాటినినిర్మూలిస్తుండాలనీ, అందుచేత విప్లవం అనేది ఎన్నటికీ పూర్తి కాదనుకుంటూ ఉంటాయనీ, ఉద్యోగార్థులకై శిక్షణలో ప్రత్యేకించి పార్టీ, ప్రభుత్వ అధికారస్థానాలలో ఉన్నవారికి అవసరమనీ మావో సూక్తికలిగారు.

ఈ కేంద్రాలు సాంస్కృతిక విప్లవాన్ని వ్యతిరేకించేవారిని శిక్షించడానికి ఉద్దేశించినవని బయటి ప్రపంచం భావించుతున్నప్పటికీ, పెకింగ్ సమీపంలోని ఈ కేంద్రాన్ని సర్వేక్షిస్తున్న విప్లవ కమిటీ, ఆ విధానాన్ని ఖండిస్తున్నది. ఈ కేంద్రం ఆశయాలు విస్తృతమైనవని వారు చెప్పారు. విప్లవ వ్యతిరేకస్థానంలోనున్నవారు ఈ కేంద్రంలో కొందరున్నారనీ, అయితే అధికసంఖ్యాకులు జిల్లాస్థాయి పరిపాలనలో ఉన్నత పదవులలో ఉన్నవారనీ వారు వివరించారు

జిల్లా అధికారులు, కమ్యూనిస్టు పార్టీ ముఖ్యులు అధ్యాపకులు అంతా ఆరేసి నెలలపాటున ఈకేంద్రంలో గడపవలసొస్తుందని, ఐదేళ్ళకొక పర్యాయం వారా విధంగా ఈ కేంద్రానికి రావాలనేది ప్రధాన పథకమని విప్లవ కమిటి వివరించింది

ఆరునెలలన్నా ఎక్కువకాలం యీ శిబిరంలో గడిపినవారున్నారు." ఒకమనిషిని ఆలోచనా సరళని మార్చడానికి అదు ఇంతలు చాలదు. వాటిని తిరిగి రివైజు ఉండాలి" అని ఒక అధికారి వివరించారు

ఈ కేంద్రానికి కాపలా నిబ్బంది అనేది లేదు నిర్వాహక సంఘం బట్టిపూ ముగ్గురు దీర్ఘకాలసభ్యులతోను, సభ్యులందరూకలసి ఎన్నుకొన్న వారితోను కూడి ఉన్నది ఉద్యోగాలలో ఉన్నప్పటి మాదిరిగానే వారికి వేతనాలు ముడుతుంటాయి. అప్పుడప్పుడు ఇళ్ళకు పోయి వస్తుంటారు

అక్కడి నివాసాలలో స్వయంగా పని చేసి నిర్మించుకొన్న మందిరాలలో స్త్రీలు, పురుషులు జీవిస్తారు సైనా అంటలు వినవచ్చే "ఉన్నంతలో గడుపుకోవాలి" అనే సూత్రాన్ని పాటిస్తూ బాలా పొదుపరితనంతో వారు జీవనం సాగిస్తారు.

దేశంలోని ప్రతి గ్రామిక కుటుంబం కమ్యూన్. పారిశ్రామిక సంస్థలలోనే అన్ని విధాలా స్వయం సమృద్ధంగా ఉండాలన్న ఆదర్శాన్ని ఈ శిబిరం కూడా పాటిస్తుంది.

అక్కడ గడిపే కాలంలో మూడింటి ఒంతు వంతులు పనిలోను, ఒక వంతు సైద్ధాంతిక అధ్యయనంలోను గడుపుతారు

ఆ శిబిరంలోని వాదంధరిలోకి చిన్నవాడి వయసు 19, వయోవృద్ధిని వయసు 60సంవత్సరాలు శారీరకంగా శక్తిలేనివారు 60 సంవత్సరాలు వయసుపైబడినవారు పదలడానికి వీలులేని కీలక పదవులలో ఉన్నవారిని మాత్రం శిబిరాలకు పోయిరావడం నుండి మినహాయిస్తారు

ఆరునెలల పరిమితి అనేది 1971లో తమిళాలలో నిర్ణయించుకున్నారు ఇతర ప్రాంతాలలో అది వేర్వేరుగా ఉన్నది 1968లో ఈశిబిరం ఏర్పాటు చేసినప్పుడు

(మిగతా 4వ పేజీలో)

నేడుతిరిగిభారత-వాక్ సేనానులసమావేశం

కాశ్మీర్‌లో అధీనప్రాంత శ్రేణి గుర్తింపుపై సమీక్ష

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు ఎస్ ఐ)

జమ్మూ-కాశ్మీర్ మండలంలో అధీన ప్రాంత శ్రేణి గుర్తింపులో సాధించిన ప్రగతిని సమీక్షించే నిమిత్తం భారత సాయుధదళాల ప్రధానాధికారి ప్రతినిధిగా ఉత్తర మండల ప్రధాన సేనాని లెఫ్టినెంటు జనరల్ సామ్ మానెక్‌షా ఇక్కడ పాకిస్తాన్ సైనిక కార్యాలయం ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్‌హమీద్‌ఖాన్‌తో సరిహద్దు వద్ద రేపు తిరిగి సమావేశమవుతారు

సిమ్లా ఒప్పందం అమలులో భాగంగా అధీన ప్రాంతశ్రేణి గుర్తింపునకు వర్తులు ప్రారంభించడానికై ఉభయ దేశాల సేనానులు సుబేక్ గడ్డ వద్దలోని ఆర్మ్రాయ్ చౌకీవద్ద యీ నెల 10వ తేదీ నుండిమూడు రోజులు సమావేశమైన సందర్భంగా సేనానులు ఇరువురి మధ్య సూటలంగా అంగీకారం కుదిరిన మీదట అధీన ప్రాంత శ్రేణి గుర్తింపు కార్యక్రమాన్ని సెక్టార్ కమాండరు చేపట్టారు

సెక్టార్ కమాండరు గతవారం నుండి సమావేశమై చర్చలు సాగిస్తున్నారు నిన్నటి ఒప్పందం కింద యితర రంగాలలో ఉభయ దేశాలసేనలఉపసంహరణజమ్మూ-కాశ్మీర్‌లో అధీనప్రాంత శ్రేణిని గుర్తింపుతో ముడిపడి ఉన్నది అధీన ప్రాంత శ్రేణిని గుర్తించియిరు దేశాలసేనానులుఆమోదించిన మీదట, సేనల ఉపసంహరణ కార్యక్రమానికి ఊతి ఊపమిస్తారు.

పంచాంగం

మంగళవారం ఆగస్టు 22

స్వస్తిశ్రీ శోభకృత సంవత్సర దక్షిణాయన వర్షఋతౌ శ్రావణ శుక్ల త్రయోదశీ రాత్రి గం. 1-58 నిం॥ వరకు. తదుపరి చతుర్దశి. ఉత్తరాషాఢ రాత్రి గం 9-37 నిం॥ వరకు. తర్వాత శ్రవణం, వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం॥ 5-05 నిం॥ నుండి ఉదయం గం. 6-46 నిం॥ వరకు మరలరాత్రి గం. 1-38 నిం॥ నుండి గం 3-14 నిం॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, వయోజనులకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహనిర్మాణమందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార ఉద్యోగములకూ, గృహములు కూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం:- నెంది బంగారములు యథాతథముగా నుండును నూనెలు, నూనెగింజలు. వతి. జనవారా. స్టాకులు షేరు ధర పెచ్చును

ఆంధ్రభూమి

మంగళవారం, 22 ఆగస్టు 1972

శతపథి ధర్మసూత్రం

ఉత్కళ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథిగారు మొన్న నాక "ధర్మ" సూత్రాన్ని ముక్తకంఠంతో ప్రవచించారు;- నదరు "నందినీ సూత్రా"న్ని అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకాగ్రణులలో ఎంతరు బాహాటంగా బలపరుస్తారో తెలియచేస్తే, జనసామాన్యం సంతోషించి కృతజ్ఞత లర్పిస్తారు.

శ్రీమతి నందినిగారు యిటీవల కొందరు వణిజ ప్రవరులనుండి ఒక లక్ష రూపాయిల విరాళాన్ని స్వీకరించారట:- సొంత వాడకానికి కాదు:- "ముఖ్యమంత్రి నిధి"లో జమకడతారు;- అధికార హోదాలో స్వయానా ముఖ్యమంత్రుల పేరిట రాష్ట్రంలో నిధులుంటాయి - ముఖ్యమంత్రులు అందులోంచి డబ్బులిస్తే దానధర్మాలకు వినియోగిస్తూంటారు;- ప్రజాస్వామ్య సోషలిస్టు పరిపాలనా వ్యవస్థలో కూడా కొల్లిటి మహారాజుల సంప్రదాయాలను కొన్నింటిని ముఖ్యమంత్రులు నేటికీ పాటిస్తున్నారు;- అందుకేకద శ్రీ మహావిష్ణువు అంశ అంతోయింతో ఉన్నవారికే రాజ్యాధికారం సంప్రాప్తిస్తుందని పెద్దలన్నారు;

కాంగ్రెస్ పరిపాలకుల ఫ్యూక్ష ధర్మాలలో నిధుల సేకరణ ఎంతో ముఖ్యమైనది:- తమ పార్టీ ఖర్చులకుగాను విరాళాలు తీసుకుంటారు - అధికారికంగా చేసే వితరణలనూ స్వీకరిస్తారు;- ఇవన్నీ పరిపాటిగా వస్తున్న ఆచారాలు.

నరే క్రిందటి గురువారంనాడు శ్రీమతి నందినిగారికి కటక్‌లో [illegible] పౌరసన్మానం జరిగిన దేట - ఏతత్ శుభసమయంలో ఆమెకు ఒక లక్ష రూపాయిల వర్సు బహుమతికరించారట:- ముఖ్యమంత్రి నిధికిట - కట్టుకథ చదివిం బారట - లక్ష రూపాయిలనగా ఏ మాత్రం:- స్వల్పాతి స్వల్పం:- ఎదో, చంద్రుడికి ఓ నూలుపోగు" అన్నట్లు, భక్తులు వాళ్ళ సంతోషంకోసం సమర్పించుకున్నారు

అనునిత్యం జరిగే యిలాంటి వృత్తాంతాలను ఎవరూ పట్టించుకోరు;- కాని, ఉత్కళరాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులకు ఏలనోగాని యీ వ్యవహారం నచ్చలేదు;- వారందరూ జట్టుగా కలిసి వెళ్ళి శ్రీమతి నందినీ శతపథిగారి దర్శనం చేసుకున్నారు;- వర్సు స్వీకారంపట్ల తమ తీవ్ర నిరసన తెలిపారు:- వాళ్ళు యిలా విన్నవించుకున్నారు:- "అమ్మా!- చందాలు వేసుకుని లక్ష రూపాయిలు యిచ్చిన వారందరూ పేరు మోసిన బ్లాక్‌మార్కెట్ వ్యాపారులు - తప్పితే ప్రభుత్వంవారే బ్లాక్‌లిస్టులో పడేసిన కంట్రాక్టర్లు:- అలాంటి కళంక వ్యక్తులనుండి దానం స్వీకరిస్తే, కాంగ్రెస్‌పార్టీ నతీక్రర్తికి మచ్చ వస్తుంది:- వాళ్ళతో నాయకులూ, మంత్రులూ, బాహాటంగా కలిసిమెలిసి తిరగడాన్ని మేము భరించలేము;- కాంగ్రెస్ ప్రతిష్ఠ దెబ్బతింటుంది- అంచేత అక్రమ ధనార్జనపరుల నుండి విరాళాలు పరిగ్రహించరాదు."

యువజన కాంగ్రెస్ నాయకులతో శ్రీమతి నందినీ శతపథి ఏకీభవించలేదు;- యీ విషయంలో తన నిదాంతాన్ని యిలా సూత్రీకరించారు ఆమె:- "బ్లాక్‌మార్కెట్ వర్తకులనుండి విరాళం తీసుకోవడంలో ఎంతమాత్రమూ దోషంలేదు;- అమాటకొస్తే, అలాంటి సజ్జనులనుండి యింకా యింకా, వీలైనంత ఎక్కువగా, విరాళాలు సంగ్రహించాలి;- దాన ధర్మాల ఖర్చుకోసమే కదా?- అక్రమ మార్గంలో వాళ్లకు ఏదైనా వరాలు అనుగ్రహించి తద్వారా వాళ్ల నుండి దానాలు పడితే తప్పేదమవుతుందిగాని, అయాచితంగా యిస్తే నిషేధంలా తీసుకోవచ్చును."

ఓకటి వ్యాపారం ద్వారా అపారలాభార్జిస్తూ, జాతీయార్థిక వ్యవస్థను చెదపురుగువలె దొలిచివేస్తున్న సంఘశత్రువులకూ పాలకవర్గాలకూ నడుమ గాఢానుబంధాలున్నాయనీ, ఆదానప్రదానాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనీ ప్రజలకు తెలుసును:- అందులో రహస్యంలేదు;- కాంగ్రెస్‌పార్టీకి తూరి విరాళాలు బ్లాక్‌మార్కెట్ నిధులనుండే లభిస్తాయి:- నీతినిజాయితీలతో బతకుతూ, న్యాయమార్గంలో శ్రమించేవారిదగ్గిర లక్షలూ కోట్లూ డబ్బుండడం అసంభవం; మానవ కృషికీ, ప్రతిభ మూలాధనికి ప్రకృతిసిద్ధంగానే పరిమితులుంటాయి:- శాసనాల ప్రకారం "అక్రమం" గాని పద్ధతులలో ఆర్జించినా యితరుల శ్రమశక్తిని దోపిడీ చేస్తేగాని లక్షలూ కోట్లూ పోగుచెయ్యడం కుదరదు:- చట్టప్రకారం జరిగే దోపిడీని "క్యాపిటలిజమ్"- అంటారు:- దాన్ని మించిన దోపిడీని "బ్లాక్‌మార్కెట్" - "లంచగొండితనం" - "అవినీతి" అంటారు:- దోపిడీలను అరికట్టి సాంఘిక న్యాయం చేకూర్చడానికే సామ్యవాద పద్ధతులను ప్రవేశపెడుతున్నట్లు పాలకులు హామీ యిస్తున్నారు:- న్యాయంగా, నైతిక మార్గంలో ధనం సంపాదించేవారు లక్షలూ కోట్లూ విరాళాలివ్వలేరు:- అచేత బ్లాక్‌మార్కెట్‌నుండే కాంగ్రెస్‌పార్టీకిఅధికంగా విరాళాలందుతాయి:- లోపాయికారీతతంగం నడుస్తున్నప్పటికీ, కనీసం పార్టీలో అభ్యుదయవాదులు దీన్ని వ్యతిరేకించి, క్రమంగా స్వస్తి చెప్పిస్తారనే ఆశ ప్రజలలో యిటీవల మొలకెత్తింది;- అక్రమ ధనార్జనపరులను పక్షపాతం లేకుండా శిక్షిస్తామని అగ్రకాంగ్రెస్ నాయకులు పదేపదే హామీయిస్తున్నారు.- వాళ్ళ అంతరాత్మ యిప్పటికైనా మేల్కొంటున్నదని ప్రజలు భావించారు

శ్రీమతి నందినీ శతపథిగారి సూత్రీకరణ అందుకే విస్తారంగా ధ్వనిస్తున్నది:- ఆమె అభ్యుదయవాది:- మాటీ కిమ్యూనిస్టు:- అలాంటి వ్యక్తినుండి ఉన్నత ప్రమాణాలు ఆశించేనరికి అవినీతి సమర్థన సంప్రాప్తించింది:- ఆమె తర్కం అపూర్వం:- ఆమె సంతాయిషీ అద్భుతం

ఫలానా మనులు అక్రమ మార్గాలలో ధనం ఆర్జిస్తున్నారని బాహాటంగా తెలిస్తే, ముఖ్యమంత్రిగా శ్రీమతి శతపథి కర్తవ్యమేమిటి?- చట్టరీత్యా వాళ్ళమీద చర్య తీసుకోవాలా?- లేకఅక్రమ ధనంలో విరాళరూపేణా వాటా తీసుకోవాలా?- "అలాంటి వాళ్ళ నుండి యింకా యింకా విరాళాలు సంగ్రహించాలి" అంటూ ఉత్సాహంగా మాటాడారు శ్రీమతి నందిని:- ఘనంగా చెప్పానను కున్నారు:- విరాళాలు ఎంత ఎక్కువ తీసుకుంటే అంతఎక్కువగా బ్లాక్‌మార్కెటును ప్రోత్సహించినట్లవుతుందని శ్రీమతినందినిగారికి అర్థంకాలేదు:- ఫలితం అంతేగదా?- వ్యాపారం చేసుకునేవారు దేవుళ్లతోరూడా బేరం పెడతారు:- లక్షరూపాయిలు లాభంయిప్పిస్తే అందులో వెయ్యిరూపాయిలు మడుపు చెల్లిస్తానంటారు:- అలాంటి వాటి ప్రతిఫలాపేక్ష లేకుండా రాజకీయ పార్టీలకు ముడుపులు చెల్లిస్తారా?—"వాళ్ళ అక్రమకోర్కెలు తీర్చనంతకాలం—" విరాళ స్వీకారం అవినీతి కాదన్నారు నందిని శతపథి;- సాన్నిధ్య సహకార, సంపర్క దోషాలు అన్యోన్యాశ్రయాలన్నారు పెద్దలు: ఆదాన ప్రదానాలున్నచోట, మొహమాటాలు తప్పవు:- పరస్పర మైత్రికి ప్రాతిపదిక ఉభయవాంఛానిధి:- బ్లాక్‌మార్కెట్ దాతల కోర్కెలు గుటుచప్పుడు లేకుండా నెరవేరుతూంటాయి:- శ్రీమతి నందినిగారి సూత్రంలోని తర్కాన్ని పూర్తిగా అంగీకరిస్తే తంబల్‌లోయ బందిపోటు ముఠాలనుండి సైతం విరాళాలు స్వీకరించవచ్చును;- అభ్యంతరం దేనికి?- సూత్రం ఒక టేకదా?

అభ్యుదయ వాదులుగా వీర సోషలిస్టులుగా చలామణి అవుతున్న నాయకులుకూడా యిలా "సినికల్"గా ప్రవర్తిస్తున్నారు కనుకనే యువతరానికి కాంగ్రెస్‌పట్ల విశ్వాసం హరిస్తున్నది: నైతిక విలువలకు తిలోదకాలిచ్చినవాళ్లు సాంఘిక న్యాయాన్ని చేకూరుస్తారనుకోవడం కేవలం భ్రాంతి

అనంతపురం, తూర్పు గోదావరి జిల్లాలలో తీవ్రదుర్భిక్ష పరిస్థితులు

అనంతపురం: ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

అనంతపురంజిల్లా అంతటా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి మంచి నీళ్ళ బావులన్నీ కూడా ఎండిపోయాయి.

పశుగ్రాసం ఎక్కడా దొరకడం లేదు వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా అనావృష్టి పరిస్థితులకు గురిఅవుతున్నది.

బావుల క్రింద వేసిన వరినారు మళ్ళు ఎండిపోయాయి బూర్లలో నాట్లువేసిన వరి పొలాలు ఎండిపోయాయి

త్రాగే నీరు పశుగ్రాసం దొరకకపోవడం వల్ల పశువులను ఎంతధర పలికితే అంతధరకు అమ్ముకుపోతున్నారు అనంతపురం పట్టణంలోను, గ్రామాలలోను కూడా కుండెడు నీరు 50 పైసలకు అమ్ముతున్నారు

ధరలు పెరిగిపోవడం, నిరుద్యోగంవల్ల వ్యవసాయ కార్మికులు తీరని కష్టాలకు గురి అవుతున్నారు. బియ్యం, కిరసనాయిలు, చక్కెర మార్కెట్‌లో దొరకడం లేదు

తూర్పుగోదావరి జిల్లా

కాకినాడ:- తూర్పుగోదావరి జిల్లాలో పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నదని, విధానసభలో సభ్యులు శ్రీ వి కృష్ణ మోహన్ పేరు విలేకరులకు చెప్పారు మెట్ట ప్రాంతాలలో పశుగ్రాసం, త్రాగేనీరు దొరకడం లేదని ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు ప్రారంభించాలని ఆయన కోరారు

బొంబాయి సమ్మె

(1వ పేజీ తరువాయి)

కాలలకు విద్యార్థులిద్దరూ హాజరుకాలేదు.

మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సమ్మె పరిస్థితి ఇదివరలో కంటె ఇప్పుడు కొంత మెరుగు అయినట్లు అధికారులు తెలియజేశారు, రవాణా సంస్థలోని 44వేల మంది సిబ్బందిలోను 2 850 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.

బొంబాయి నగరంలో ప్రయాణీకులకు రవాణా సౌకర్యం కల్పించే 16 వేల టాక్సీలుకూడా నేడు సాయంకాలం సమ్మె చేశాయి

రోటరీక్లబ్‌వారు పెర్సేటు సంస్థలు తమ కార్లను ప్రయాణీకులకు పిలిచి సంతపరకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించారు.

కాలేజీ విద్యార్థులూ సమాజ సేవా సంస్థలు 2 వందల మున్సిపల్ ట్రక్‌లలో రోడ్లపైన ఉన్న చెత్తను తొలగించి తీసుకొని వెళ్ళారు

సోమవారంలోగా డ్యూటీలకు హాజరైన సిబ్బందిపై ఎట్టి చర్య తీసుకొనబోమని మున్సిపల్ కమిషనర్ జారీచేసిన ప్రకటనను సిబ్బంది ఎవ్వరు లక్ష్యపెట్టలేదని సిబ్బంది సంయుక్త కార్యాచరణ సమితి అధికార ప్రతినిధి తెలియజేశారు.

కర్నూలులో చేపపిల్లల పెంపకానికి ప్రాంతీయ కేంద్రం త్వరలో ఏర్పాటు

కర్నూలు, ఆగస్టు 21 (పి టి.ఐ)

60 సంవత్సరాల కిందట కర్నూలులోనూ గుంటూరులోనూ స్థాపించిన చేపపిల్లల పెంపకం కేంద్రాలు కేవలం రాయలసీమ ప్రాంతానికేకాక మొత్తం రాష్ట్రానికంతటికి చేపపిల్లలను పెద్దఎత్తున సరఫరా చేయగల్గుతున్నాయనీ, కర్నూలులోని కేంద్రం రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చేప పిల్లల అవసరమైనా వీలునుబట్టి ఆయా ప్రాంతాలను బాటని సరఫరా చేయటానికి రాయలసీమ అభివృద్ధి బోర్డు అనుమతించిందనీ కర్నూల్ ప్రభుత్వాస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమునావర్ సదికీకి శుక్రవారం విలేకరులకు చెప్పారు

కర్నూలుజిల్లాలో కరువుభావ పరిస్థితులున్నప్పటికీ ఈ కేంద్రం ఇదివరకు లేనంతటి అధిక సంఖ్యలో చేపపిల్లలను ఉత్పత్తి చేయగలిగిందని ఆయనఅన్నారు

రాయలసీమ జిల్లాలవారికి కూడా ఇదివరలోకంటె అధికంగా చేపల పెంపకంపై ఆసక్తి పెరిగిన కారణంగా కర్నూలు, గుంటూరులలో చేపపిల్లల కేంద్రాలను మరింత వృద్ధి చేయటమే కాక కేంద్రాలలో మరో కేంద్రాన్ని నిర్మించామనీ, కర్నూలులో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికై ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన చెప్పారు.

కరువుపరిస్థితి దృష్ట్యా తక్షణ సహాయ చర్యలు

రాష్ట్ర ప్రభుత్వానికి స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 21 (పి టి ఐ)

రాష్ట్రంలో కరువుపరిస్థితి తీవ్రమైనదనీ తక్షణమే స్వతంత్రపార్టీ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై చర్యలు ప్రారంభించవలసిందిగా స్వతంత్రపార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

మెనర్ ఇరిగేషన్ పనులన్నింటికీ మరమ్మతులు చేయించాలని మంచినీటి బావులు త్రవ్వించాలని, కరవు పాంతాలలో ప్రత్యేక పథకాలకు కృషి చేయాలని, ప్రతిపాదించింది ఉపాధి కరువు ఒక పొడవటిపోగు ప్రారంభించాలని 85 పైసలకు కిలో బొప్పాయి అనేవరకైనా నిల్వయ్యం సరఫరా చేయాలని పార్టీ రాష్ట్రమండలి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో వసూలవుతున్న భూకులపన్నుని రద్దుచేసి వియ్యం స్వేచ్ఛా రవాణాను అనుమతించాలనికూడా ఆ తీర్మానంలో కోరారు

దీనివల్లధరలు తగ్గుతుమేకాక కరవు ప్రాంతాలతో [illegible] జనం చేయూతనుందని అందులో పేర్కొన్నారు

ప్రతిజిల్లాలోను కరవు నివారణ సంఘాలను నెలకొల్పి ఆహార ధాన్యాలను సేకరించి పేదప్రజలకు పంపిణీ చేయాలని పార్టీ తన కార్యకర్తలను ఉద్బోధించింది

బొల్లారం గంగపుత్ర సంఘం ఎన్నికలు

బొల్లారం ఆగస్టు 21

బొల్లారం గంగపుత్ర సంఘం 62వ వార్షిక సమావేశం యీనెల 20వ తేదీన నగర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కిష్టమ్మన్‌రావు అధ్యక్షతన జరిగినది

ఈ కింది నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు

అధ్యక్షుడు శ్రీ ఇ ఆర్. బాలయ్య ఉపాధ్యక్షులు: శ్రీ వి వి నర్సింహ్మ శ్రీ వి ఎల్ పాపయ్య, కార్యదర్శి: శ్రీ పి ఎన్ హనుమంతరావు సహాయ కార్యదర్శి: శ్రీ ఇ వి బాలరాజ్ చట్టల కార్యదర్శి: శ్రీ ఇ ఆర్ వెంకయ్య, వెంకాయతి కార్యదర్శి: శ్రీ వి రాజయ్య మత్స్య కార్యదర్శి శ్రీ వి బాలయ్య విద్యాకిరణ కార్యదర్శి: శ్రీ ఎం ఇ జ్ఞానేశ్వర్, పత్రిక కార్యదర్శి: శ్రీ జి శ్రీ లక్ష్మి నారాయణ, కోశాధికారి. శ్రీ వి ఎల్ నరసింహ్మ మరి తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు

వైస్‌ఛాన్సలర్‌కు వైద్యవిద్యార్థుల మెమొరాండం

హైదరాబాద్, ఆగస్టు 21

1970-71వ సంవత్సరం ఎం బి బి ఎస్ మొదటి సంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఆలస్యంగా జరిగినందువల్ల విద్యార్థుల అమూల్యమైన కాలం వ్యర్థమందనీ అక్టోబర్ చివర వారంలోగా మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తిచేయాలనీ ఉస్మానియా, గాంధీ వైద్యకళాశాల ఎం బి బి ఎస్, మొదటి సంవత్సరం విద్యార్థుల పక్షాన ఒక ప్రతినిధివర్గం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ నరేంద్ర మరిడికి మెమొరాండం సమర్పించారు

అక్టోబర్‌లో పరీక్షలనిర్వహించి మూడు వారాలలోగా ఫలితాలు ప్రకటించాలనీ, ఈ విద్యార్థులకు నవంబర్ ఒకటవ తేదీనుండి రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించి తరగతులు నిర్వహించవలసిందిగా కోరారు ప్రతినిధివర్గానికి శ్రీ సిద్ధిక్ నాయకత్వం వహించారు.

వాణిజ్య పన్నురద్దుకు రాష్ట్రాల వ్యతిరేకత

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ,పి టి ఐ)

పొగాకు, చక్కెర, సిగార్లపై మినహా ఇతర సరకులపై జాతీయ పన్నుల స్థానే సెంట్రల్ ఎక్సైజ్ సుంకం విధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా లేవని కేంద్ర మంత్రి శ్రీ వై బి చవాన్, పార్లమెంట్ సభ్యుల సంప్రదింపుల సంఘానికి చెప్పారు

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో కొంతకాలం క్రిందట యీ ప్రతిపాదన చర్చకు వచ్చినదని మంత్రి చెప్పారు

రాష్ట్రాలకు ఇచ్చిన రుణాలపై కేంద్ర ప్రభుత్వం వసూలు చేసున్న వడ్డీరేటు చాలా తక్కువగా ఉన్నదని పలువురు సభ్యులు విమర్శించారు రాష్ట్రాల రుణభారం తగ్గించాలని వడ్డీ రేటును ఒకటి శాతానికి తగ్గించాలని సభ్యులు కోరారు.

ప్రజలనుండి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న మొత్తాలపై ఐదు శాతంచొప్పున వడ్డీ చెల్లిస్తున్నదని, అందువల్ల రాష్ట్రాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ తగ్గించడం సాధ్యంకాదని శ్రీ చవాన్ చెప్పారు

1972 మార్చి నెలాఖరునాటికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి 6780 కోట్లు బాకీ పడ్డాయని, దీనిని మాఫీ చేయడమంటే ఆ మేరకు కేంద్రం నష్టపడగలదని అయితే యీ అంశాన్ని ఆరవ ఫైనాన్స్ కమిషన్ పరిశీలనకు నివేదించామని శ్రీ చవాన్ వివరించి చెప్పారు

రిజర్వు బ్యాంకులో రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్టులు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు నేటి సమావేశంలో చర్చకు వచ్చాయి

1972మార్చి 31వ తేదీ నాటికి రాష్ట్ర ప్రభుత్వాల ఓవర్ డ్రాఫ్టు 600కోట్లు ఉన్నదని, ఏప్రిల్ నెలలో ఇది 641కోట్లకు పెరిగినదని ఆయన చెప్పారు ఓవర్ డ్రాఫ్టుల చెల్లింపును గూర్చి అదనపు ఆర్థిక వనరులు సమకూర్చుకోవడాన్ని గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసామని శ్రీ చవాన్ చెప్పారు

కమతాల గరిష్ఠ పరిమితిబిల్లు నిరంతర చర్య'

స్వతంత్రపార్టీరాష్ట్ర నందలివిమర్శ

విజయవాడ ఆగస్టు 21 (పి టి ఐ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన భూకమతాల గరిష్ఠపరిమితి విధింపు బిల్లు "అత్యంత అహేతుకమైనదనీ, నిరంతర శైథిల్యమైనదనీ నష్టదాయకమైనదనీ, రాజకీయ ఉద్దేశ్యాలతో కూడుకున్నదనీ" స్వతంత్ర పార్టీ పేర్కొన్నది

భూమిలేని వ్యవసాయ కార్మికుల సమస్యను ఈ బిల్లు పరిష్కరించగలదని ఈ పార్టీ అభిప్రాయం వెలిబుచ్చింది

భూస్వాములుకాని స్వాధీనం చేసుకున్న మిగులు భూమికి హేతుబద్ధమైన నష్టపరిహారం చెల్లించాలనీ, ఆరిస్థితిలో అమలులో వచ్చిన తేడీనుండే ఈ బిల్లును అమలు జరపాలని స్వతంత్రపార్టీ రాష్ట్ర మండలి ఒక తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది

స్వాధీనం చేసుకున్న మిగులు భూమిలో 60 శాతాన్ని షెడ్యూల్ కులాలు, తరగతులకు, 40 శాతం ఇతర వెనుకబడిన తరగతులకు, మిగిలిన 10 శాతాన్ని సమాజంలోని బలహీనవర్గాలకు పంపిణీ చేయాలని కూడా పార్టీ రాష్ట్ర మండలి అభ్యర్థించింది

మైనర్లు, మేజరు, అవివాహిత బాలికలను సమానంగా చూడాలని కూడా అందులో కోరారు

బరోడాలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

బరోడా ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

బరోడా యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు

యూనివర్సిటీకి ఎదురుగా ఉన్న పోలీసు చౌకీపై విద్యార్థులు అంతకుముందు రాళ్లు విసిరారు పోలీసులు యూనివర్సిటీ ఆవరణలో ప్రవేశించి లాఠీఛార్జి చేశారు సెక్యూరిటీ సిబ్బంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నారు

విద్యారంగం సంస్కరణలకు సంబంధించి గుజరాత్ విద్యార్థి సమితి పిలుపునిచ్చిన నిరసనలో పాల్గొనేందుకు ప్రతిరోజూ విద్యార్థులు అందోళన జరుపుతున్నారు

నగరంలో నేడు

ఉస్మానియా విశ్వవిద్యాలయం మొదటి హాస్టల్‌లో ప్రవర్తనకు ఉదయం 10.30 గంటలకు యూనివర్సిటీ సెనెట్ హాలులో పిన్నిపోల్ డ్యూటీ ఎస్ వి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తారు.

నాంపల్లి హోప్ రోడ్‌లోని 74 ఆదర్శ నగర్, బిడియల్ హోటల్‌లో సాయంత్రం 4.30 గంటలకు పత్రికా సమావేశం జరుగుతుంది. సభ్యులు సమావేశానికి జగద్గురు శంకరాచార్యులకు ప్రసంగిస్తారు.

క్రీడా భూమి

చదరంగం పోటీ 16వ ఆటకు డ్రా

రెమ్‌జానిక్, ఆగస్టు 21 (రాయిటర్)

స్పాస్కీ, విక్టర్‌మధ్య జరుగుతున్న ప్రపంచ చదరంగం పోటీ 16వ ఆట నిన్నటిరాత్రి డ్రా అయింది 40వ ఎత్తుగడ తర్వాత యదార్థవిరామం ఆటను డ్రాయిడా చేయవలసి ఉండగా 90 నిమిషాలు ఆడకుండా తీసుకొని ఇద్దరూ ఎదురెదురుగా కూర్చుంది ఆడారు బాలా స్వల్పమైన పొరపాట్లుచేస్తూ ఇద్దరూ 60 ఎత్తుగడల దాకా ఆటనడిపారు అయితే ఆటను డ్రాయిడా చేయడానికి రెఫ్రీ అంగీకరించకపోవడంతో ఇద్దరూ డ్రాకు అంగీకరించారు

రుమేనియాకు కెనెడియన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ టైటిల్

టొరాన్‌టో ఆగస్టు 21 (ఎ పి.)

కెనెడియన్ ఓపన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రుమేనియాకు చెందిన ఇలీవస్టేస్ గెలుచుకున్నాడు.

రోడీషియాకు చెందిన ఆండ్రిల్‌పాటిన్‌సను ఓడించిన స్టేస్ 72వేల 600డాలర్ల విలువగల ఈ టైటిల్‌ను సంపాదించాడు.

రోడీషియా క్రీడాకారులకు బ్రిటన్ పాస్‌పోర్టులు నిరాకరించే సూచన

లండన్, ఆగస్టు 21 (ఎ ఎస్.పి)

మూనిక్‌లోజరిగే ఒలంపిక్ పోటీలలో పాల్గొనే రోడీషియా క్రీడాకారులకు బ్రిటన్ పాస్‌పోర్టులుఇవ్వరాదలచుకోలేదని అధికార వర్గాలద్వారా తెలిసింది

పి.టి.ఐ. ఉద్యోగి సర్దేశాయ్ మృతి

బొంబాయి, ఆగస్టు 21 (పి టి ఐ)

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వార్తా సంస్థలో సర్కులేషన్ విభాగం ప్రధానాధికారి శ్రీ కె వి సర్దేశాయ్ మెదడులో రక్త స్రావానికి అంతరాయం పలింగా అస్పత్రిలో నేటి రాత్రి మరణించారు అంత్యక్రియలు రేపు ఉదయం జరుపుతారు

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ పునరుద్ధరణ

హైదరాబాద్, ఆగస్టు 21

దేవాదాయశాఖమంత్రి శ్రీ పి హెచ్. ఎస్ ఆర్ పి పి మూరిరాజు కొంతలోకూడాలో ఆగస్టు 24వ తేదీ ఉదయం 8-20 నిముషాలకు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుపుతారు

దుర్భిక్షంవల్ల భువనగిరి తాలూకానుండి ప్రజల వలస

భువనగిరి, ఆగస్టు 21

నల్గొండజిల్లా భువనగిరి తాలూకాలో తీవ్ర కరువుదృష్ట్యా గానంలేక పశువులు మృతికిందాయనీ అనలే వాటుగు సంవత్సరాలుగా కరువులో బాధపడుతున్న రైతులు ఈ సంవత్సరం మరింత బాధలకు గురవుతున్నారని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె నాగేందర్‌రావుఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అనావృష్టివల్ల పునాసపైరులు వెడిపోయి నవనీ బావులలో నీరు ఎండిపోయి గ్రామాలలో మంచినీటికికూడా కష్టమైన లోటు ఏర్పడిందనీ,చేనిన నారుమడులు ఎండిపోవడలిపోయాయని ఆయన పేర్కొన్నారు

వ్యవసాయ పనులులేక కూలీలు, గ్రామాలు పట్టణాలకు కదుకలిపడుతున్నాయని శ్రీ నాగేందర్‌రావు తెలియజేశారు

ఇప్పుడు రక్షిత నీరాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంనుండి దొరికిన లోట ఎంతో కొంత పశుగ్రాసం సంపాదించి లారీలపై అతికష్టంమీదతెచ్చుకున్నారనీ ఇప్పుడుఅది కరువైందనీ ఆయన వివరించారు

అంతవరకు ప్రజలకు ప్రభుత్వపరంగా ఎటువంటి సహాయ కార్యక్రమాలు పాల్గొనలేదనీ ఈ పరిస్థితి కొనసాగితే దుర్భర పరిస్థితి ఏర్పడగలదని ఆయన హెచ్చరించారు

సహాయ కార్యక్రమాలు వారంలో చాలని ఆయన విజ్ఞప్తి చేశారు

సాగర్ సర్ ఎడమ కాలువలు ఎండిపోతున్నందువల్ల పేదలు పనులుకుంటున్నారనీ గ్రామాలలోని చాలా మంది పనికోసం నాగార్జునసాగర్ ప్రాంతానికి వలసపోతున్నారనీ ఆయన పేర్కొన్నారు

ఎభుత్వ చౌకదుకాణాలలోకి బియ్యం సరఫరా కావడం లేదనీ పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

గత నాలుగేళ్లుగా కరువు ఏర్పడినప్పటికీ కనీసం పశుగ్రాసాన్ని ఎప్పటికప్పుడు తాత్కాలికంగా నిలివేసారు మూడు నాలుగు సంవత్సరాల క్రిస్తు కనీసం పశుగ్రాసం ఉత్పత్తి చేసేందనీ కనీసం అసాధారణ పరిస్థితులను పరిగణ లోనికి తీసుకొని కనీసం రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు.

అమర్‌నాథ్ యాత్రల ప్రారంభం వాయిదా

శ్రీనగర్ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

శ్రీనగర్‌నుండి పవిత్రతమర్థక్షేత్రం నగాలలో అమర్‌నాథ్ లోకటం పార్వతీశంకరుడు సంవత్సరం అమర్‌నాథ్ యాత్రం ప్రారంభించి వాయిదావేశారు

శ్రీనగర్ నుండి సహాల్‌గావ్ వరిన పవిత్ర రజతవేత్రం సహాల్‌గావ్ వరిన రాలో రెండు రోజులుగా భారీ వర్షాలు పడుతున్న కారణంగా సికాలంలో అమర్‌నాథ్ లోకటం ఆలస్యమైంది.

అమర్‌నాథ్ గుహకు దారిలోగా యాత్రికులు ప్రయాణం చేయవలసిన మహాగుణ్ కనుమలో మంచు కురుస్తున్నదని కూడా వార్తలు తెలియజేశాయి

పవిత్ర రజత తంతో సహా 4 500 మంది యాత్రికులు నేడు సహాల్‌గావ్ నుండి బయలుదేరి 24 వ తేదీన అమర్‌నాథ్‌లోని శివలింగ దర్శనం చేసుకోవలసినదిగా అక్కడికి చేరుకోవలసి యున్నది కాని వర్షాల వల్ల అది సా

'మిగులు భూములపై ఆక్రమణకు ఉద్యమం'

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సంఘటితం కావాలని మార్క్సిస్ట్ నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

"మితవాద పోకడలో ఉన్న భూసంస్కరణ శాసనాలైనా అమలు కావాలంటే, సంఘటితంగా పటిష్టమైన పోరాటాలు జరపడంద్వారా మాత్రమే" అది సాధ్యమవుతుందని. మార్క్సిస్టుపార్టీ నాయకులు అన్నారు.

మార్క్సిస్టుపార్టీ అధ్యక్షుడు నిన్న ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ వారు పైవిధంగా అన్నారు.

వ్యవసాయ రంగంలో వ్యవస్థాపరమైన మార్పుల సాధనకు ఎదురుగకుండా పోరాటం జరపాలని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, సుందరయ్య, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు ఎ. కె. గోపాలన్, పోలిట్ బ్యూరో సభ్యుడు మాకినేని బసవపున్నయ్య ఉద్బోధించారు.

భూకమతాలపై గరిష్ఠ పరిమితులు తగ్గించాలనే ఆశయం నెరవేరకుండా చేయడంలో పెద్దపెద్ద భూస్వాములకు తోడ్పడే రీతిలోనే ప్రస్తుతం తలపెట్టిన భూసంస్కరణ శాసనాలు ఉన్నాయని శ్రీ సుందరయ్య అన్నారు

ప్రిమ్యునల్స్ పని జరగడనీ, అందుకల్ల "పోలీస్ నిర్బంధ కాండను ప్రైవేటు ఎదిరించి" మిగులుభూమిఆక్రమించుకొనేట్లు గ్రామస్థాయిలో ప్రజలను సిద్ధంచేయాలని ఆయన విజ్ఞప్తిచేసారు పేదలు, వ్యవసాయ కార్మికులు మెదలైన పనిచేసుకు బతికే వర్గాలను "కొట్టడం" ద్వారా పాలక వర్గాలు, భూస్వాములు దౌర్జన్యమార్గాలకు తలవడ్డారని ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

ప్రజల సంక్షేమంపట్ల నిజంగా శ్రద్ధ ఉంటేపక్షంలో, ఇందిరాగాంధీని బలపరుస్తున్నవారు సైతం ఈ ప్రజాపోరాటాలలో చేరవచ్చని ఆయన చెప్పారు మితవాద కమ్యూనిస్టుపార్టీని దృష్టిలో పెట్టుకొనే ఆయన ఈ మాట అన్నారనేది స్పష్టమవుతున్నది

భూకమతాల పరిమితి తగింపు శాసనాలు తీసుకురావడానికి ప్రభుత్వం ఎంతో వ్యవధి తీసుకోవడం వల్ల, భూస్వాములు తమ మిగులు భూములను బంధువులు మరుపునే అవకాశం లభించినదనీ, అందువల్ల శాస్త్రబద్ధంగా భూమి దున్నేవారికి కాని, భూరహితులు లేని ఇతర పేద ప్రజలకుకానీ పంచడానికి మిగులు భూమి ఏమీ లభించదని శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు

"ఆపరిమితుల తగ్గింపు శాసనంవచ్చిన క్షేత్రం లోనూ, రాష్ట్రాల లోనూ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు దానిని అమలు పరచ"వని ఆయన అన్నారు. అందువల్ల ఆశాసనాన్ని అమలుపరచి, అర్హులైనవారికి మిగులు భూమి పంచేట్లుగా ప్రజలే సంఘటితమై ప్రభుత్వంపీద ఒత్తిడి తీసుకురావాలని శ్రీ గోపాలన్ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తమ పాలిత సంవత్సరాలలోనూ, ప్రభుత్వ భూమిలుతగ్గి పరోక్షపన్నులు అధికమైనాయి. తద్వారా పేదప్రజానీకంపై పన్నుల భారం విపరీతమైనదని శ్రీ గోపాలన్ అన్నారు,

ప్రస్తుత పాలనాయంత్రాంగం భూసంస్కరణ శాసనాలను అమలు పరచడానికి, ప్రజాపోరాటాలు, త్యాగాలద్వారా మాత్రమే వ్యవస్థాపరమైన మార్పులు సాధ్యంకాగలవనీ శ్రీ బసవపున్నయ్య అన్నారు

భూకమతాలపై గరిష్ఠపరిమితిని 10-15 ఎకరాలకు తగ్గించాలనీ, స్వాధీనపరచుకునే మిగులు భూమి కింద భూస్వాములకు ఎట్టిపరిహారం చెలించబడదని పేర్కొంటూ ఆ సభ ఒక తీర్మానం ఆమోదించినది.

కండజోడుకంటె 'కాంటాక్ట్‌లెన్స్' సురక్షితమని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (పి టి ఐ)

సరిగా అమర్చినపక్షంలో కండ్లజోడు కంటె 'కాంటాక్ట్‌లెన్స్' ఎంతోసురక్షితమైన దని, మెరుగైనదని రెండు దశాబ్దాల అనుభవం అనంతరం డాక్టర్లు చెప్పారు.

మయోపియా ఉన్నవారికి ఇవిఎంతో ప్రయోజనకరమైనవి భారతదేశంలో సుమారు 20వేల మంది కాంటాక్ట్‌లెన్స్‌ల వల్ల చూపుపొందుతున్నారు కాంటాక్ట్‌లెన్స్ వినియోగిస్తున్నవారి సంఖ్య ప్రపంచంలో 2కోట్ల వరకు ఉన్నది

మనదేశంలో ఏటాసుమారు 2వేలమందికి పైగా కాంటాక్ట్‌లెన్స్ అమర్చుకున్నారు

న్యూఢిల్లీలోన అందత్వ నిరోధక జాతీయసంస్థకు చెందిన కాంటాక్ట్‌లెన్స్ యూనిట్ గతమాడు సంవత్సరాలలోను సుమారు 700 మందికి కాంటాక్ట్‌లెన్స్ అమర్చింది 10 పేలకుపైగా ప్లాస్టిక్‌లెన్స్‌లను ఈ సంస్థ ప్రైవేటు ప్రాక్టీషనర్లకు సరఫరా చేసింది

ధన్‌బాద్ జిల్లాలో కార్మికులపై కాల్పులు: ఒకరి మరణం

పాట్నా, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

ధన్‌బాదు జిలాలో కుమారధూది ఇంజనీరింగ్ వర్క్స్‌వద్ద కార్మికులపై నిన్న పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మృతి చెందారు మరొకరు గాయపడ్డట్టుకూడా నేడు ఇక్కడకు అధికారికంగా సమాచారం అందినది.

కోపోద్రిక్తులైన కార్మికులు అంతకు ముందు కాకాంతో పోలీసు బృందంపై దాడి చేసారనీ, ఒక మేజిస్ట్రేటు, పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గాయపడ్డారని అధికారులు తెలిపారు.

కొంతమంది తమతోటి కార్మికులను సస్పెండ్ చేయడంపట్ల నిరసనగా కార్మికులు సమ్మెచేస్తున్నారు.

స్వతంత్రపార్టీనుండి పెద్దఎత్తున రాజీనామాల వార్తపై లచ్చన్న ఖండన

విజయవాడ, ఆగస్టు 21 (పి.టి.ఐ)

శ్రీ ఎన్. జి రంగా రాజీనామా దరిమిలా వందలాది కార్యకర్తలు స్వతంత్ర పార్టీకి రాజీనామాచేసారన్న వార్తలు నిజం కాదని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి లచ్చన్న చెప్పారు.

కార్యవర్గ సభ్యులు 29 మందిలోను ఐదుగురు, పార్టీ కార్యకర్తలు 29 మంది మాత్రమే పార్టీకి రాజీనామా చేసారని ఆయన ఇక్కడ విలేకరులతో చెప్పారు

రైతాంగం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిన పరిస్థితులలో శ్రీ రంగా, మరి కొందరు సహచరులు స్వతంత్ర పార్టీనుంచి విడిపోవడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు

జక్కోరలో సహపంక్తి భోజనాలు

బాన్సవాడ, ఆగస్టు 21

బాన్సవాడ తాలూకాలోని జక్కోర గ్రామంలో ఈనెల 16 వ తేదీ నాడు స్వాతంత్ర్య రజతోత్సవాలలో భాగంగా సహపంక్తి భోజనాలు జరిగాయి అన్ని కులాలకు చెందిన సుమారు 600 మంది కలిసి భోంచేశారు.

లలిత కుమారికి వైద్య శాస్త్రంలో ఆరు స్వర్ణపతకాలు

వరంగల్, ఆగస్టు 21

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎమ్ బి బి.ఎస్. ఫైనల్ పరీక్షలలో ఆరు స్వర్ణ పతకాలు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థి డాక్టర్ లలితకుమారికి లభించాయి. మొన్న సాయంత్రం జరిగిన స్నాతకోత్సవంలో ఈ పతకాలు బహూకరించారు.

ఆరు స్వర్ణపతకాలను పొందిన డాక్టర్ లలితకుమారి పై చదువులకు విదేశాలకు వెళ్లడానికి వైద్య శాస్త్రాన్ని ప్రదర్శించారు ఆమె ప్రస్తుతం ఉస్మానియా వైద్యకళాశాలలో 'పనూత' శాస్త్రంలో ఎమ్. డి చేస్తున్నారు

గౌరారం పద్మశ్రీ క్లబ్

గజ్వేల్, ఆగస్టు 21

కర్మశ్రీ క్లబ్ సర్వసభ్యసమావేశములో ఈ క్రింది వారు కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు

అధ్యక్షులు: శ్రీ యస్. వి. క్రిష్ణారావు, ఉపాధ్యక్షులు: శ్రీ బి. నర్సింహారెడ్డి కార్యదర్శి: శ్రీ వి మిలయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ ఎ మనోహర్, కోశాధికారి: శ్రీ బి. శేషరెడ్డి. (స్వ వి.)

సిమ్లా ఒప్పందం పాక్ ప్రయోజనాలకు హానికరమట

ముస్లింలీగ్ సెంట్రల్ కౌన్సిల్ ప్రకటన

లాహోర్, ఆగస్టు 21 (రాయిటర్)

"సిమ్లా ఒప్పందం పాకిస్తాన్ జాతీయ ప్రయోజనాలకు హానికరమైనద"ని పాకిస్తాన్ ముస్లింలీగ్ సెంట్రల్‌కౌన్సిల్ నిన్న ఖండించింది

ఈఒప్పందాన్ని బలపరుచు పార్లమెంటు కార్యవర్గం ఇంతకుముందు ఆమోదించిన తీర్మానాన్ని సెంట్రల్‌కౌన్సిల్ తోసిపుచ్చింది

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించరాదని కూడా సెంట్రల్‌కౌన్సిల్ పాక్ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది

సరోజినీ ఆస్పత్రికి కపాడియా విరాళం

హైదరాబాద్, ఆగస్టు 21

సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో కెంటోపాక్టీ (కంటిపొర దెబ్బతిన తొలగించి మంచిది అమర్చే) విభాగాన్ని ఏర్పరచడానికి శ్రీ టి డుల్ కపాడియా 60 వేల రూపాయిల విరాళం ఇచ్చారు.

ఆగస్టు 15వ తేదీ నాడు ఆస్పత్రిలో జరిగిన ఉత్సవంలో ఈ విరాళం పత్రం వారు ఆ ఆస్పత్రికి వైద్యఆరోగ్యశాఖల కార్యదర్శి శ్రీ వి ఆర్. కె శాస్త్రి అధ్యక్షత వహించారు డైరెక్టర్ శ్రీ ఆల్ రామచేం దరావు రోటరీక్లబ్‌వారు ఉత్తమ నర్సుకు, ఉత్తమ వార్డుబాయ్‌కు బహుమతులు ఇచ్చిన అవార్డులను పంచారు

ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీ పి కిషన్‌రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు శ్రీ రామచేం దరావు కపాడియా దాతృత్వాన్ని ప్రశంసించారు శ్రీ శాస్త్రి కెంటోపాక్టీ విభాగ నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదాన్ని ఇప్పించగలమని హామీ ఇచ్చారు.

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికై ఈజిప్టుకు అమెరికా కొత్త సూచన

కైరో, ఆగస్టు 21 (పి టి ఐ)

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికై అమెరికా ఈజిప్టుకు కొత్త ప్రతిపాదనను అందజేసింది

గత గురువారంనాడు జరిగిన ఈజిప్టు జాతీయ అసెంబ్లీలో అధ్యక్షుడు సాదత్ ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలిపారని తెలిసింది

అయితే ప్రతిపాదనపట సాదత్ ప్రత్యేక ఆసక్తి ఏమీకనబరచలేదు. ఇందులో కొత్తఅంశాలేమీలేవని ఆయన అన్నట్లు తెలిసింది.

విభేదాల పరిష్కారానికి పాకిస్తాన్ రాజకీయ పార్టీల చర్చలు

రావల్పిండి, ఆగస్టు. 21 (ఎ.ఎఫ్ పి.)

ప్రభుత్వ స్థాయిలో నన్నిహిత సహకారం, రాజకీయ పార్టీల మధ్య విభేదాల పరిష్కారం మున్నగు అంశాల గురించి పీపుల్స్ పార్టీ, నేషనల్ అవామీ పార్టీ, జమాతె-ఉల్-ఉలేమా-ఏ-ఇస్లామి పార్టీల సమావేశంలో చర్చించినట్లు వాయువ్య సరిహద్దు రాష్ట్రం ముఖ్యమంత్రి మౌలానామఫ్తి, మహమ్మద్ నిన్న పెషావరులో అన్నారు.

పాక్ అధ్యక్షుడు భుట్టోతో పాటు మిగతా పార్టీల నాయకులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఈ చర్చలో ఒకరి మీద ఒకరికి అపనమ్మకం మినహా మరేమీ కన్పించలేదని ఆయన చెప్పారు.

నిజామాబాద్ జిల్లా పోలీసులపై ఆరోపణ

నిజామాబాద్, ఆగస్టు, 21

నిజామాబాద్ జిల్లా ఆర్మూరు తాలూకాలోని గాంధీ నగర్ వాస్తవ్యుడైన లింగం వల్లి రాజన్న మరణం గ్రామస్థులకు అనుమానాస్పదంగా ఉన్నది

జిల్లాలోని పోలీసు అధికారులు ఈ విషయంలోని నిజాన్ని బయటకు తీయడానికి శ్రద్ధవహించడంలేదని అనుకుంటున్నారు

నిజామాబాద్ జిల్లా పౌర హక్కుల రక్షణకమిటీ ఇది దారుణ హత్యఆరోపిస్తూ ఒక కరపత్రాన్ని విడుదల చేసింది దీనికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించడానికి జిల్లా ప్రజాతంత్ర శక్తులను, ప్రజాస్వామ్య పార్టీలు ముందుకు రావలసిందిగా కోరింది.

బీడీలు చుట్టడంలో పోటీ నిర్వహణ

నిజామాబాద్, ఆగస్టు 21

నిజామాబాద్ లయన్స్‌క్లబ్, కార్మిక సంక్షేమశాఖ కలిసి స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీలలో బీడీలు చుట్టడం అన్నది కొత్త అంశం పెరిబీడీలను చుట్టడంలో వరుసగా శ్రీమతి గులామ్ అహమదీ తారాసాహెబ్ బీడీ ఫ్యాక్టరీకిచెందిన శ్రీమతి బి రుక్మిణి బాయి రెండు గంటలలో 800 బీడీలు చేసి గెల్చుకున్నది. రెండవ బహుమతి తాహూర్ సౌదెకర్ ఫ్యాక్టరీకిచెందిన శ్రీమతి లక్ష్మి బాయి గెల్చుకున్నది చిన్న బీడీలు చుట్టడంలో మజుతీరాప్ ఫ్యాక్టరీకి చెందిన శ్రీమతి లక్ష్మీబాయి ప్రథమబహుమతి లిక్కూడా ఫ్యాక్టరీకి చెందిన శ్రీమతి బంటులక్ష్మిబాయి రెండవ బహుమతి గెల్చుకున్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వద్ద 82 లక్షల టన్నుల ధాన్యం నిల్వ

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

ఈ సంవత్సరం నాటికి రిజర్వులో ఉన్న ధాన్యాలు కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద మొత్తం 82 లక్షలటన్నుల అపార ధాన్యాలు ఉన్నట్టు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ పి షిండే చేడు లోక్‌సభలో డాక్టర్ కర్ణిసింగ్ ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ తెలియజేశారు

ప్రస్తుతం వాడుకోవలసిన 28 లక్షల టన్నులు కాకుండా 47 లక్షల టన్నుల ధాన్యాలు అదనపు నిల్వగా ఉంటాయని మంత్రి చెప్పారు.

'హితవాద' పత్రిక తిరిగి ప్రారంభం

నాగపూర్, ఆగస్టు 21 (పిటిఐ)

గత నాలుగురోజుల తర్వాత "హితవాద"ఆంగ్ల దినపత్రిక నేడు తిరిగి వెలువడింది. కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ పత్రిక గత నాలుగు రోజులు వెలువడలేదని మేనేజిమెంటు ప్రకటనలో పేర్కొన్నది.

ఆమనగల్లు సమితిలో కలరాసోకి 13 మంది మరణం

ఆమనగల్లు, ఆగస్టు 21

ఆమనగల్లు సమితిలోని పెక్కు గ్రామాలలో కలరా ప్రబలంగా ఉంది, కలరా సోకి ఇంతవరకు 13 మంది మృతిచెందారు ఆమనగల్లులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవారు కలరా నిరోధానికై ఎంతోకృషి చేస్తున్నప్పటికి తగినన్ని మందులు వారి వద్ద లేవు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్. నరహరి రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టరును జిల్లా ఆరోగ్య, వైద్య శాఖాధికారిని కలిసి వెంటనే అవసరమైన మందులు సరఫరా చేయవలసిందిగా కోరారు.

24న నగరంలో యజుర్ ఉపాకర్మ

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

ఈనెల 24వతేదీ గురువారంనాడు యీ దిగువ ప్రదేశాలలో యజుర్ఉపాకర్మ జరుగుతుంది.

నల్లగుంట శంకరమఠంలో ఉదయం 9-30కి శ్రీ కల్యాణసుందరశాస్త్రి యజుర్ ఉపాకర్మ జరిపిస్తారు.

హర్షికర్‌బాగ్‌లోని రిజైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ వీరరామవఅయ్యంగార్ ఇంట్లో ఉదయం 9-30కి శ్రీ రామనాథ్‌శాస్త్రి యజుర్ఉపాకర్మ జరిపిస్తారు. అమీర్‌పేట 6-3-864/4 ఇంట్లో శ్రీ కె ఎస్. విశ్వనాథ గణపతి, నికిందరాబాద్ హైదర్‌బస్తీ సత్యనారాయణ దేవాలయంలో శ్రీ పరమేశ్వరశాస్త్రి శ్రీ జి ఎస్. రామమూర్తిశాస్త్రి యజుర్ఉపాకర్మ జరిపిస్తారు

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

21-8-72

తెల్లజొన్నలు	115-00	116-00
పచ్చ "	105-00-	106-00
పచ్చ "	104-00	105-00
పసుపు	180-00	250-00
కందులు	150-00	160-00
ఎర్రకందులు		
చిన్నవి	130-00	140-00
పెసలు	155-00	160-00
మినుములు	210-00	230-00
శనగలు	130-00	135-00
ఉలవలు	80-00	82-00
జెము	150-00	210-00
నలు	93-00	96-00
తవిలు	85-00	85-00
పక్కజొన్నలు	100-00	110-00
మిర్చి	250-00	310-00
చింతపండు	130-00	200-00
ఎలిగడ్డ	45-00	65-00
ఉలిగడ్డ	38-00	45-00
గోధుమలు	110-00	125-00
పసుపులు	116-00	120-00
నువ్వులు	250-00	315-00
ఇలాతి పలుకులు		
పెదవి	200-00	210-00
అముదాలు	139-00	140-00
పెద్ద కందిపప్పు	210-00	215-00
చిన్న కందిపప్పు	190-00	195-00
మినప పప్పు	315-00	326-00
పెసర పప్పు	230-00	235-00
శనగ పప్పు	150-00	153-00
పిఠశనగ పప్పు	195-00	200-00
దనియాలు	135-00	160-00
ఇలాతికాయ	150-00	170-00
పొంబలు	165-00	170-00

బిజినేపల్లి సమితి కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్ కర్నూల్, ఆగస్టు 21

బిజినేపలి పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటివల ఇన్‌చార్జి అధ్యక్షుడు శ్రీ ఎ. సుదర్శనం అధ్యక్షతన జరిగింది

బిజినేపల్లి సమితి కరువు పరిస్థితులకు గురైన ప్రాంతంగా పకటించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని సమావేశం నిర్ణయించింది సమితి ప్రాంతంలో పత్తి గానం కరువైపోయిందనీ, వ్యవసాయ కూలీలకు ఏపిధంగాను కూలీ లంబించనందున నిరాహార పరిస్థితులను ఎదుర్కొంటున్నారనీ సభ్యులు తెలియ చేసారు

సమితి ప్రాంతంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతి పూర్తి చేయడానికై చర్యలు తీసుకున్నట్లు బి డి వో శ్రీ ఎస్ హెచ్ ప్రేమ చంద్రరావు సభ్యులకు తెలియ చేసారు

కర్నూలులో కవి సమ్మేళనం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, ఆగస్టు, 21

భారత స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా జిలా తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యాన స్థానిక స్వామి వివేకానంద సంస్కృతోన్నత పాఠశాల ఆవరణలో కవి సమ్మేళనం జరిగింది

శ్రీ కె వి శివ శర్మ ఈ సమ్మేళనానికి అధ్యక్షతవహించారు డాక్టర్ సి యం కృష్ణమూర్తి తెలుగు సాహిత్యాన్ని గురించి ఉపన్యసించారు దాదాపు ఇరువది మంది స్థానిక యువకవులు తమ స్వీయ రచనలు పఠించారు

సంఘ కార్యదర్శి శ్రీ హిరాలాల్ పాల్గొనంలో కోశలకు, కవులకు స్వాగతంచెప్పి, పూలమాలకు బదులు "శ్రీ అరవింద ప్రబోధము" అను పుస్తకాలను బహూకరించి,కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను సన్మానించారు.

బంగ్లాదేశ్‌తో త్వరలో భూటాన్ దౌత్యసంబంధాలు

తిమ్‌ఫూ ఆగస్టు 21 (పి టి ఐ)

"భారతదేశాన్నిమినహా ఇతర దేశాలతో దౌత్యసంబంధాలు పెట్టుకొనేఉద్దేశ్యంకానీ, "కొలంబో ప్రణాళిక క్రింద తప్ప ఇతర దేశాలనుండి నేరుగా సహాయస్వీకరణకు ఏర్పాటు చేసుకునే ఉద్దేశ్యం" కానీ ప్రస్తుతానికిలేదని భూటాన్‌రాజుజిగ్మేసింఘేవాంగ్‌చుక్ స్పష్టంగా చెప్పారు.

"సరియైనరీతిలో సంబంధాలు నిలబెట్టుకోవడం" ఇప్పుడప్పుడే బైనాతో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకొనే అవకాశాలు కూడా లేదని ప్రపంచ పత్రికా విలేకరులతో తెలిసారిగా మాట్లాడుతూ నిన్న ఇక్కడ ఆయన చెప్పారు

"బైనాతో మాకు సరియైన సంబంధాలే ఉన్నాయి. సరిహద్దులలో ఉద్రిక్తతకానీ, విభేదాలుకానీ మాకులేవు" అని ఆయన అన్నారు.

దౌత్యసంబంధాలఏర్పాటుకు సంబంధించి బంగ్లాదేశ్‌కు "ఒక ప్రత్యేకత" ఉన్నదని ఆయన అన్నారు "మొదటిది, అది మా పొరుగుదేశం, రెండవది, ఉభయదేశాల అభివృద్ధి సాధనకు వీలుగా బంగ్లాదేశ్‌తో వాణిజ్య, ఆర్థిక రంగాలలో సహకారానికి అవకాశాలు ఉన్నాయి. అందువల్ల త్వరలోనే బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్‌లో సహాయ కార్యక్రమాలకు 20 లక్షలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 21

మహబూబ్‌నగర్ జిల్లాలో కరువుసహాయ పనులకు జిల్లాకలెక్టర్ శ్రీ ఎం. అనందుల్లా నయీద్ 20 లక్షలు కేటాయించారు.

ఇందులో 10 లక్షలు సహాయ కార్యక్రమాలకు 5 లక్షలు తాగే నీటి పథకాలకు, 5 లక్షలు తక్కువ కూలీలకు ప్రత్యేకించారు

మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు చెద్దగాలేవు. మొన్న మహమూద్‌నగర్ నుండి తిమ్మాజిపేటవరకు జల్లులువర్షాయి.

ప్రతి మునిసిపాలిటీలో హోమియో వైద్యశాల ఏర్పాటుకై సూచన

హైదరాబాద్, ఆగస్టు 21

తెలంగాణా ప్రాంతంలోని "ఏ" క్లాసు మునిసిపాలిటీ లన్నిటిలో హోమియో వైద్యశాలలను ఏర్పాటు చేయాలని, జిల్లాలో తెలంగాణా ప్రాంతపు హోమియోపథం కళాశాలనియమించాలని తెలంగాణాహోమియో పరిక్ మెడికల్ గ్రాడ్యుయేట్ల సంఘం రాష్ట్రీయ వైద్యశాల డైరెక్టరుకు సమర్పించిన మెమొరాండంలో కోరినది.

ఖమ్మంలో 12 హరిజన వాడలకు విద్యుద్దీపాలు

ఖమ్మం, ఆగస్టు 21

ఖమ్మంజిల్లా వట్టంలో గుట్టలబజార్ హరిజనవాడకు ఆగస్టు 15నాడు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభించారు జిలా మొత్తంలో 12 హరిజనవాడలకు ఈ సందర్భంలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించినట్లు డివిజన్ ఇంజనీర్ తెలిపారు.

గాంధాసిరి గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాను జిలాకలెక్టర్ ఈనెల 14వతేదీన ప్రారంభించారు.

షేవర్ స్విష్ పునరాగమనం

ఊరూరా స్వాతంత్ర్య రజతోత్సవాలు

రామగోపాల్‌పేట

సికింద్రాబాద్‌లోని రామగోపాల్‌పేటలో డాక్టర్ డి హనుమంతరావు పతాకావిష్కరణ చేసారు శ్రీ ఎం శంకరయ్య పిల్లలకు మిఠాయి పంచారు.

శ్రీ డి రాజు వందనసమర్పణ చేసారు.

నల్లగొండ గ్రంథాలయం

నల్లగొండలోని-భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచారశాఖవారు, కళా గ్రంథాలయ సంస్థవారు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థి కవి సమ్మేళనం ఏర్పాటు చేసారు

ఎన్ జి కళాశాల తెలుగుశాఖ అధిపతి డాక్టర్ దూలిపాళ శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు

క్షేత్ర ప్రచారశాఖ అధికారి శ్రీ ఆర్ ఆర్ రావు అతిథులకు స్వాగతంచెప్పారు

గ్రంథపాలకులు శ్రీ కె నాగేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

దాదుషహా

దాదుషహ, దార్మిసార్, పెలిలండ, మొగలిపురా రేంజిలలో స్కూళ్ళు-డిప్యూటీ ఇన్స్పెక్టర్ కార్యాలయాలపై కుమారి పి ఎస్ మాణిక్యం, ఎం బాలకృష్ణారావు, శ్రీమతి అమీదున్నిసా బేగం మహ్మద్ జమాలుద్దీన్ వరుసగా జాతీయ పతాకాలను ఎగురవేసారు

ఖమ్మం

ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ గులాం జిలాని త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు.

ఖమ్మం జిల్లాకు చెందిన 71 మంది స్వాతంత్ర్య సమరయోధులను జిలాకలెక్టర్ అంతరంగిక కార్యదర్శి శ్రీ జి నారాయణ రావు సభకు పరిచయం చేయించారు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శుభవసుందరరెడ్డి తదితరులు ప్రసంగించారు.

మౌంట్‌ఫోర్ట్ హైస్కూలులో కొత్త బ్యాచికి జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేసారు

జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీమతి పి జహనారాబేగం అధ్యక్షత వహించారు.

గుడిమల్కాపూర్

హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లో శ్రీ దత్తాత్రేయ భజనమండలి అధ్యక్షుడు శ్రీ సి శ్యామ్ పతాక వందనం చేసారు

పెంగ్విన్ పెక్స్‌టైల్స్

పెంగ్విన్ టెక్స్‌టైల్స్ ఫ్యాక్టరీలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ ఆర్ ఎన్. రామస్వామి పతాకారోహణం జరిపారు

డైరెక్టర్ శ్రీమతి కమలా రామస్వామి మిఠాయి పంచారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి మేనేజర్ శ్రీ ఎ వి శేషమూర్తి బహుమతి ప్రదానం చేసారు

ధూదిగల్

స్వాతంత్ర్య రజతోత్సవాలసందర్భంగా ఊరి నెం 14వ అర్ధరాత్రివేళ ధూదిగల్ గ్రామంలో దాదాపు వేయిమంది జాగరూకులు ఊరేగింపు జరిపారు

15 వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం వి రామరెడ్డి జెండా వందనం చేసారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీరామచంద్రరావు బహుమతి ప్రదానం చేసారు.

కరీంనగర్ జిల్లా

రజతోత్సవాల సందర్భంగా సిరిసిల్ల వల్లభపూర్ మండలపల్లి, పెద్దపల్లిలో పబ్లిక్ టెలిఫోన్ కార్యాలయాలను పారంభించారు

కాగడాల ఊరేగింపు

ఈనెల 14 నాటి రాత్రి విద్యార్థి పరిషత్తుకు చెందిన 150 మంది కరీంనగర్‌లో కాగడాల ఊరేగింపు జరిపారు

కరీంనగర్ ఎస్ డిపోలో డివిజనల్ కంట్రోలర్ శ్రీ జి వెంకటస్వామి జెండా వందనం చేసారు ఎస్ స్టాండులో డిపో మేనేజర్ శ్రీ పి పై దీనకుమార్ పతాకావిష్కరణ చేసారు. ఆకర్షణీయమైన బస్సులను అందంగా అలంకరించి పట్టణంలో ఊరేగించారు

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్ కృష్ణకుమార్ బహుమతి వితరణం చేసారు

బస్టాండులో దీపాలంకరణకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంగా టెలిఫోన్ శాఖవారు బస్ స్టాండ్‌లో పబ్లిక్ టెలిఫోన్‌ను ఏర్పాటు చేసారు

రాష్ట్ర బాలగవ తరగతి సిబ్బంది సంఘం కరీంనగర్ శాఖ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ ఎ లాలయ్య జండావందనము చేసారు

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. మల్లయ్య తదితరులు పాల్గొనారు

మార్కెట్ కమిటీ కార్యాలయంలో కరీంనగర్‌లోని మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జండావందనం చేసారు.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ జి. హనుమంతరెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు

కరీంనగర్ బాలికల హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. గంగాధరరావు అతిథులకు స్వాగతం చెప్పారు

మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ జి ఆర్. గోపాలరావు, స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ నారాయణ స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీ డి మల్లేశం తదితరులు ప్రసంగించారు

శ్రీ ఆదినారాయణ వందన సమర్పణ చేసారు

సుల్తానాబాద్

ఈనెల 14 నాటి రాత్రి 12 గంటలకు సుల్తానాబాద్ సమితి సర్వసభ్య సమావేశం జరుగింది సమితి అధ్యక్షుడు శ్రీ జి రాజారెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీయుతులు టి కాంతారావు, హనుమంతు, నారాయణరావు గోపాల్‌రెడ్డి, ఎ రామచందర్‌రావు నారాయణరెడ్డి తదితరులు ప్రసంగించారు,

అమరవీరుల ఆత్మశాంతికై సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు

మెట్‌పల్లి

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఈనెల 14న అర్ధరాత్రివేళ మెట్‌పల్లి సమితి సర్వసభ్య సమావేశం జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ వి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు దేవూరి రాజం గుప్త, గంగుల భూమయ్య ప్రతాపరెడ్డి, ఎస్ మురళీధరరావు తదితరులు ప్రసంగించారు

అమరవీరుల ఆత్మ శాంతికై సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు

మంథని

మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాంస్కృతిక పదర్శనలు జరిగాయి

14 నాటి అర్ధరాత్రి మంథని సమితి సర్వసభ్య సమావేశం జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ పి కిషన్‌రావు అధ్యక్షత వహించారు

అమర వీరులకు సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు,

కల్వచెర్ల

మంథని సమితి, కల్వచెర్ల గ్రామంలో సర్పంచ్ శ్రీ కాశ్యరరావు జాతీయ జెండాను ఎగురవేసారు విద్యుచ్ఛక్తి సరఫరాకుకూడా ఆయన ప్రారంభోత్సవం చేసారు

జగిత్యాల

జగిత్యాల సమితి కార్యాలయంపై అధ్యక్షుడు శ్రీ దర్మారావు పతాకావిష్కరణ చేసారు

శ్రీయుతులు సర్వయ్య, బాలాయజరావు ఎం ఎ జబ్బార్ తదితరులు ప్రసంగించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఎస్. రాజేశ్వరరావును ఈ సందర్భంలో సన్మానించారు

బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ సి హనుమంతరావు వందనసమర్పణ చేసారు

ధర్మపురి

ధర్మపురిలో గ్రంథాలయ భవనానికి జగిత్యాల సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి పారంభోత్సవం చేసారు

బండిలింగాపురం

కరీంనగర్ జిల్లా మెట్టుపల్లి తాలూకా బండి లింగాపురం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి సామలింగుబాయి పతాకావిష్కరణ జరిపారు పట్వారి శ్రీ ఎ రంగారావు టెలిఫోన్ సౌకర్యానికి ప్రారంభోత్సవం జరిపారు

నాగపురి

వరంగలు జిల్లా జనగామ తాలూకాలోని నాగపురి గ్రామ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ డి లక్ష్మీనారాయణ అధ్యక్షతన రజతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి దీపాలంకరణతో పాఠశాల రెండు రోజులు వెలుగొందింది ఊరేగింపు పతాకావిష్కరణ బహిరంగసభ. ఆటల పోటీలు సాయంతము సాంస్కృతిక కార్యక్రమములు, విజేతలకు విద్యార్థులకు విద్యాకమిటి ఉపాధ్యక్షులగు శ్రీ జి నరసింహారెడ్డి చేత బహుమతి పదానము సర్వాయి పాపయ్య దళమువారి బుర్రకథ విచిత వేషధారణ బాలికల నృత్య పదర్శనలు జరిగాయి సాంస్కృతిక ప్రతిపదిగగు శ్రీ కె గోపయ్య వందన సమర్పణచేశారు

మెటుపల్లి

మెటపల్లి టౌనితనిఖీ బ్యాంకు ఉద్యోగుల కవి స్వాతంత్ర్యరజతోత్సవాల సందర్భముగ పురస్కరించుకొని శ్రీ పి వి ప్రతాపరెడ్డి అధ్యక్షతన ఉత వంజరిగింది

బ్యాంకు అధికారులు సిబ్బంది బాల్ బ్యాడ్‌మింటన్ క్యాంపస్ ఆటలపోటీలు నిర్వహించారు విజేతలకు శ్రీ మహమ్మద్ ఆలీ బహుమతులు పంచారు తదుపరి సాంస్కృతిక కార్యక్రమం జరిగింది

కోటపల్లి

కరీంనగర్ జిల్లా కోటపల్లిలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి హనుమయ్య స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ చేశారు ఆటల పోటీలు నిర్వహించారు సాయంతం పదాధికారి శ్రీ ఎ శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఆటల పోటీలలోని విజేతలకు బహుమతి పదానంచేసారు గ్రామ ప్రముఖులు శ్రీ భగవారావు శ్రీ తిరుపతి రావు మొదలినవారు ఉపన్యసించారు.

సర్వ గ్రామం

ఆత్మకూరు తాలూకా సర్వగ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ జరిపారు అధికసంఖ్యలో గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వివిధ ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

సిమెంట్ కార్మికుల సమ్మె పరిష్కారానికి కేంద్రమంత్రి యత్నం

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

సిమెంట్ ఫ్యాక్టరీల కార్మికులు మేనేజిమెంట్ మధ్య నాయ్యమైన ఒప్పందం కుదర్చడానికి సకల ప్రయత్నాలు చేస్తామని కార్మిక మంత్రి శ్రీ కాడిల్కార్ నేడు లోక్‌సభలో ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ పకటించారు

తాత్కాలిక సహాయం సమస్యపై కార్మికుల్ని సమ్మె చేస్తున్నారనీ కార్మిక ప్రతినిధులు యాజమాన్య ప్రతినిధులతో అనుచర్చలు జరివామనీ, విభేదాలు కొంతవరకు తగ్గినవనీ శ్రీ కాడిల్కార్ వివరించారు

ఈ సాయంత్రం తిరిగి చర్చలు కొనసాగించవస్తున్నట్టు శ్రీ కాడిల్కార్ తెలియజేసారు

రెండు రాష్ట్రాలలో 'మిగులు' డాక్టర్లు

న్యూఢిల్లీ ఆగస్టు 21 (పిటిఐ)

రాజస్థాన్‌లో 400 మంది ఒరిస్సాలో 660 మంది డాక్టర్లు అదనంగా ఉన్నట్టు సమాచారం అందినదని ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖల ఉపమంత్రి శ్రీ ఎ కె కిస్కు నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మరి ఏ ఇతర రాష్ట్రం నుండి ఈ విధంగా మిగులు డాక్టర్లు ఉన్నట్టు వర్తమానం లేదని అయన చెప్పారు

రాజస్థాన్‌లోని డాక్టర్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలియజేసారు

ముస్లింల సాంఘిక శాసనంలో సవరణలకై కేంద్ర శాసనానికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 21 (పిటిఐ)

ఒక భార్య ఉండగా రెండవ పెండ్లికి ముస్లింలకు అనుమతి ఇవ్వడానికై చట్టబద్ధమైన వ్యవస్థ ఒకటి అవసరమని, రెండవ పెండ్లి చేసుకొనదలచిన వ్యక్తి, సాంఘిక ఆర్థిక పరిస్థితిని విచారించి భార్యల హక్కులను నిర్ధారించిన అనంతరం పెండ్లికి అనుమతించాలని ముస్లింల సాంఘిక శాసనంపై హైదరాబాద్ ముస్లిం ప్రముఖులు ఒక సంయుక్త పకటనలో సూచించారు

1961లో ముస్లిం సాంఘిక శాసనాన్ని సవరించుకూ వాకిస్తాన్ ముస్లిం కుటుంబ శాసన ఆర్డినెన్స్‌ను అమలు పరచినదని ఇతర ముస్లిందేశాలుకూడా ఇట్టి శాసనాలు చేశాయని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

ఖురాన్‌కూడా ఒకేభార్యను కలిగిఉండాలని సూచిస్తున్నదని కొన్ని సందర్భాలలో మాత్రమే దీనిని సడలించడానికి అవకాశమిచ్చారని టర్కీ, ఇరాన్, మరి కొన్ని ముస్లిం దేశాలలో ఏకభార్యత్వాన్ని నిర్దేశిస్తూ శాసనాలు కలవని ఈ సంయుక్త ప్రకటనలో సూచించారు

అఖిల భారత ఆజాద్ ప్రాథమిక పరిశోధనాసంస్థ నిజాహత్ బోర్డు ముస్లిం సాంఘిక శాసనాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని వేసినది ఈ బోర్డు సభ్యులు, ఇతర ముస్లిం ప్రముఖులు ఇటీవల సమావేశమై పై ప్రకటనను చేశారు విడాకుల విషయంలోకూడా చట్టబద్ధమైన వ్యవస్థ ఆయా కేసులను విచారించి తప్పని పరిస్థితులలోనే విడాకులకు అనుమతి ఇవ్వాలని ఈ ప్రకటనలో సూచించారు పాకిస్తాన్‌లోను ఇతర ముస్లిం దేశాలలోను ఇట్టి నిబంధనలే కలవని పార్లమెంటుకూడా ఇట్టి శాసనాన్ని చేయాలని కూడా దీనిలో కోరారు ముస్లింల వారసత్వానికి సంబంధించికూడా ఈ ప్రకటనలో తగిన సూచనలు చేశారు

నక్సలైట్ల నుండి ట్రాన్స్‌మీటర్ స్వాధీనం

కలకత్తా, ఆగస్టు 21 (పిటిఐ)

నక్సలైట్లకు చెందిన ఒక శక్తివంతమైన ట్రాన్స్‌మీటర్‌ను, ఒక ముద్రణాలయాన్ని పోలీసులు నేడు స్వాధీనం చేసుకున్నారు

ఈ ట్రాన్స్‌మీటరు పెట్టె రూపంలో ఉన్నది దీనిలోని పరికరాలన్నీ సరిగా ఉన్నాయి తూర్పు కలకత్తాలోని మానికతలా ప్రాంతంలోగల హల్దార్‌పారాలో ఒక ఇంటినుండి ఈ ట్రాన్స్‌మీటరును స్వాధీనం చేసుకున్నారు భాగాలను ఊడదీసివేసిన మరొక ట్రాన్స్‌మీటరును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

ఇద్దరు నక్సలైట్లను ఈ సందర్భంలో అరెస్టు చేసామని ఆకస్మికంగా వర్తమానాలు పంపేందుకు ఈ ట్రాన్స్‌మీటర్లను ఉపయోగించినట్లు వారు అంగీకరించారని పోలీసు కమిషనర్ శ్రీ చక్రర్తి తెలిపారు.

ముద్రణాలయాన్ని నగర ఈశాన్య ప్రాంతంలో స్వాధీనం చేసుకున్నారు.

నక్సలైట్ పత్రికలను, రాయబజార్ రికార్డులను ఈ ముద్రణాలయంలో అచ్చువేసేవారని ఆయన చెప్పారు ముద్రణాలయంలో ముగ్గురిని అరెస్టు చేశారు.

'నవ్య కళాసాగర్' ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 21

అఖిలభారత తెలుగు రచయితలసంఘం కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షతన నవ్యకళాసాగర్ అను సాంస్కృతిక సంఘము సంజీవరెడ్డినగర్‌లో ఆగస్టు 18వ తేదీన స్థాపించబడినది

గౌరవ అధ్యక్షులు; శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షులు; శ్రీ ముప్పాళ్ళ పూర్ణచంద్రరావు ఉపాధ్యక్షులు; శ్రీ వి పార్థసారథి కార్యదర్శి; శ్రీ కె. కృష్ణారెడ్డి ఉపకార్యదర్శులు; (కళ) శ్రీ సి హెచ్ యస్ వి డి శర్మ (సాహిత్యం) శ్రీ ఎ. కుటుంబరావు కోశాధికారి; శ్రీ యం వి వాగేశ్వరరావు

దీనదయాళ్ ఉపాధ్యాయ పరిశోధనా సంస్థకు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

జనసంఘ్ మాజీ అధ్యక్షుడు కీర్తిశేషులు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ పేరుతో ఏర్పాటు చేసిన రిసెర్చి సంస్థకు ఆర్.ఎస్.ఎస్ నాయకుడు శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్ నేడు ప్రారంభోత్సవం చేసారు

భారత సంస్కృతీ విలువలు ఆధారంగా సాంఘిక ఆర్థిక రాజకీయ వ్యవస్థను రూపొందించే విషయంలో ఈ సంస్థపజ్ఞాన పరిశోధన చేసారు

పోరమళ్ళలో పాఠశాల గదుల నిర్మాణానికి విరాళాల సేకరణ

పోరమళ్ళ, ఆగస్టు 21

విద్యాకమిటీ అధ్యక్షులు శ్రీ తిరుమలరావు అధ్యక్షతన పురప్రముఖులు 15వ తేదీన సమావేశమై 1972-73 కొరకు విద్యాభివృద్ధికొరకు పాఠశాలలో మూడు గదులు నిర్మించడానికిగానుఅప్పటికప్పుడే దాదాపు వెయ్యిరూపాయల విరాళం పోగు చేసి ఇంకా రెండువేలరూపాయలు వసూలు చేసి మామూలుగానే మూడు గదులు నిర్మించాలని తీర్మానించారు

అధ్యక్షులుగా: శ్రీ డి తిర్మల్‌రావు మధ్యాహ్న భోజన కమిటీఅధ్యక్షులుగా శ్రీ డి వి తిమ్మలరావు, పోషకుల కమిటి అధ్యక్షులుగా శ్రీ వెంకట్‌రెడ్డి, కార్యదర్శిగా పధానోపాధ్యాయులు ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు

వెనుకబడిన వర్గాల సంక్షేమానికి 275 కోట్ల వ్యయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వెనుకబడిన తరగతులు ఇతర వర్గాలతో సమాన స్థాయికి వచ్చేటట్టు వారి సంక్షేమానికిగాను గత 18 సంవత్సరాలలో 275 కోట్ల రూపాయలను ఖర్చుచేసినట్టు విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ కె ఎస్. రామస్వామి నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

నాలుగవ ప్రణాళికలో ఇందుకోసం 142 కోట్ల రూపాయలు కేటాయించినట్టు మంత్రి తెలియజేసారు,

కొరియాలో భారీవర్షం కురిసి 353 మంది మృతి

సియోల్, ఆగస్టు 21 (రాయిటర్)

మధ్య కొరియాలో తీవ్ర వర్షాలవల్ల వరదలవల్ల కూలిపోయిన కట్టడాలను ఎత్తివేయడానికి విధ్వంసమైన ప్రాంతాలలో సహాయకార్యక్రమాలకుగాను దాదాపు ఐదు లక్షలమంది అధికారులు, సైనికులు విద్యార్థులను నియమించారు

కొండచరియ కూలిపడిన ప్రాంతాలలో మట్టిని తోడివేస్తున్నారు కొండచరియలు కూలడం వల్ల 202 మంది మృతిచెందారు

ప్రభుత్వ అంచనాల ప్రకారం మొత్తం 353 మంది మృతి చెందినట్టు తెలుస్తున్నది అయితే చాలా ఎక్కువ మంది మృతి చెందినట్టు స్థానిక వారిలు తెలియజేస్తున్నవి

విశాఖపట్నంలో కవి సమ్మేళనాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం ఆగస్టు 21

విశాఖపట్నం పోర్టుఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసులో శ్రీ అంగర వెంకటకృష్ణారావు అధ్యక్షతన ఈనెల 18వ గురువారం కళామందిరంలో 18వ తేదీన విధాన పరిషత్ సభ్యుడు శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు అధ్యక్షతన "విశాఖ సాహితి" స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా కవి సమ్మేళనాలు జరిగినవి

అంగర వెంకట కృష్ణారావు వసంతరావు రామకృష్ణారావు పి వి సీతారామమూర్తి, తాకర్ల హరనాథ్, 'సకవర్', 'కవిరాజు' కీలపర్తి, ద్విభాష్యం రామేశ్వరరావు పుట్టా పరమేశ్వరావు, ముదగడ సూర్యప్రకాశరావు, మండలి వెంకటేశ్వర్లు, కాసారపు అాతారావు, దివరకొండ దుర్గాప్రసాదరావు, యస్వీ రమణమూర్తి వి వి రామయ్య కాకరాజు వీరరాఘవరావు, పోలవరపు శ్రీహరిరావు, శివల జగన్నాథరావు యల్ రాంబాబు 'మహేంద్ర' పల్లంరాజుగడ్డ రామారావు, బాలి సాంబశివరావు, 'మిత్రశ్రీ', కాకి విశ్వనాథం, గండికోట బ్రహ్మజీరావు పాల్గొన్నారు.

ఢిల్లీ సంఘటనలపై న్యాయవిచారణ

ప్రభుత్వం నిర్ణయించినట్టు పార్లమెంటులో మంత్రి పంత్ ప్రకటన

న్యూఢిల్లీ: ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

హోమ్‌గార్డ్స్ అధికారి హత్యా సంఘటనపైనప్పు, ఆ తరువాత ఢిల్లీ పరిసరాలలోని పాహిద్‌పరలో జరిగిన సంఘటనలన్నీటిపైన న్యాయవిచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు హోమ్‌శాఖ సహాయమంత్రి కె సి పంత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

ఆ సంఘటనలపై దర్యాప్తు జరుగుతున్నదనీ, త్వరగతిన అది పూర్తికాగలదనీ ఆయన చెప్పారు

బాయిదా తీర్మాన ప్రతిపాదనకు శ్రీ ఎస్. ఎమ్ బెనర్జీ ప్రభృతులు ఇచ్చిన నోటీసును స్పీకర్ సభలో వోటింగ్‌కు పెట్టిన సందర్భంలో శ్రీ పంత్ పైవిధంగా ప్రకటించారు దానికి అవసరమైన 50 మంది సభ్యుల మద్దతుకూడా లభించలేదు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన 48 మంది సభ్యులు మాత్రం దాన్ని బలపరచారు

బాయిదా తీర్మాన ప్రతిపాదనకు సభ అనుమతి లభించలేదని అతడు బాత స్పీకర్ ధిల్లాన్ ప్రకటించారు,

రాజ్యసభనుండి వాకౌట్

షాహిద్ పరా సంఘటనలపై ప్రభుత్వం తీసుకున్న వైఖరివల్ల నిరసనగా, రాజ్యసభ సమావేశంనుండి నేడు జనసంఘ్ సభ్యులు వాకౌట్ చేసారు

ప్రభుత్వ వైఖరి ఏమాత్రం సంతృప్తికరంగాలేదని వాకౌట్‌కు పూర్వం డాక్టర్ భాయ్‌మహావీర్ తెలిపారు

హత్యానంతరం సంఘటనలపై న్యాయ విచారణ జరిపించగలమని హోమ్‌శాఖ సహాయమంత్రి పంత్ తెలిపారు

వెనుకబడిన వర్గాల సంక్షేమానికి 275 కోట్ల వ్యయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వెనుకబడిన తరగతులు ఇతర వర్గాలతో సమాన స్థాయికి వచ్చేటట్టు వారి సంక్షేమానికిగాను గత 18 సంవత్సరాలలో 275 కోట్ల రూపాయలను ఖర్చుచేసినట్టు విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ కె ఎస్. రామస్వామి నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

నాలుగవ ప్రణాళికలో ఇందుకోసం 142 కోట్ల రూపాయలు కేటాయించినట్టు మంత్రి తెలియజేసారు,

రేసులలో అక్రమ పందేల పెరుగుదలపై ప్రభుత్వ పరిశీలన

తమిళనాడు రెవెన్యూమంత్రి ప్రకటన

మదాసు ఆగస్టు 21 యు ఎన్,ఐ)

రేసులపై చట్టవిరుద్ధంగా పందాలు కాయటం పెచ్చుపోతున్నట్టు అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తమిళనాడు రెవిన్యూమంత్రి శ్రీ వి. యు వణ్ణుగలోనేడు తమిళనాడు విధానసభలో చెప్పారు

రేసుల పందాలపై పభుత్వం కొన్ని ఆంక్షలు పెట్టినందుకు కారణంగా చట్టవిరుద్ధంగా పందాలుకాయటం పెచ్చుపోయిన సంగతి ప్రభుత్వానికి తెలుసునా అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పైవివరణ చెప్పారు

మంత్రి శ్రీ వణ్ణుగం మరో ప్రశ్నకు జవాబుగా 1970-71లో చెన్నై రేస్ కోర్సు నుండి ప్రభుత్వానికి గండి రేస్‌కోర్సు నుండి 1,78 46 000 రూపాయల మొత్తం లభించిందనీ 1971-72 సంవత్సరంలో 1 99,48 000 రూపాయల మొత్తం లభించిందనీ తెలియజేశారు.

జాకీపాట్ మొత్తాలకు సరియైన టిక్కెట్లు లేకపోతే ఇప్పటివలె ఒకరోజు మాత్రమేకాకుండా వరుసగా రెండురోజులు వాయిదావేసి మూడవరోజు మొత్తానికి కలపాలని ఒక సభ్యుడు చేసిన సూచనను మంత్రి నిరాకరించారు.

అలా వాయిదా వేయటంవల్ల జాకీపాట్ మొత్తాలు బహుపెచినవి కావటంవల్ల తత్కారణంగా ఆ జాకీపాట్ గెలుచుకున్న వ్యక్తి ప్రమాదంలో చిక్కుకొనకుండా రక్షణ కల్పించే విషయం సమస్యగా మారటం జరుగుతుందని మంత్రి చెప్పారు

'సవ్య కళాసాగర్' ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 21

అఖిలభారత తెలుగు రచయితలసంఘం కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షతన నవ్యకళాసాగర్ అను సాంస్కృతిక సంఘము సంజీవరెడ్డినగర్‌లో ఆగస్టు 18వ తేదీన స్థాపించబడినది

గౌరవ అధ్యక్షులు; శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షులు; శ్రీ ముప్పాళ్ళ పూర్ణచంద్రరావు ఉపాధ్యక్షులు; శ్రీ వి పార్థసారథి కార్యదర్శి; శ్రీ కె. కృష్ణారెడ్డి ఉపకార్యదర్శులు; (కళ) శ్రీ సి హెచ్ యస్ వి డి శర్మ (సాహిత్యం) శ్రీ ఎ. కుటుంబరావు కోశాధికారి; శ్రీ యం వి వాగేశ్వరరావు

సర్వజ్ఞ సమ్మేళనం

కాకినాడ ఆగస్టు 21

రాష్ట్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం సమ్మేళనం యీ నెల 27వ తేదీన ఇప్పుడు రంగరాయ మెడికల్ కాలేజీలో జరుగుతుంది

రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఈసమ్మేళనానికి పారంభోత్సవం చేసారు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ యీ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు

ఆరోగ్య, వైద్య, మున్సిపల్ పరిపాలనాశాఖల కార్యదర్శి శ్రీ వి ఆర్ కె శాస్త్రి, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ డి రామచంద్రరావు యీ సమ్మేళనంలో ప్రసంగిస్తారు

మధుమాలంచ జూనియర్ కాలేజి, షక్కర్‌నగర్

గవర్నమెంటు ఈ విద్యాసంవత్సరము 1972-73 నుండి మధుమాలంచ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియెట్ కోర్సులు ప్రవేశపెట్టుటకు అనుమతించినది. విద్యాబోధన ఇంగ్లీషులో, తెలుగులో జరుగును.

పార్టు I ఇంగ్లీషు
పార్టు II తెలుగు హిందీ
పార్టు III (సైన్సు గ్రూపులు)

I మాథమాటిక్స్, ఫిజికల్ సైన్సు, బయాలజీ
II బయాలజికల్ సైన్సు, ఫిజికల్ సైన్సు, మాథమాటిక్స్
III కామర్సు, ఎకనామిక్సు, సివిక్సు

ప్రవేశముకోరువారు తమజిల్లా సెన్సిస్టార్‌ను కలిసికొనవలెను దరఖాస్తు పాఠశాలలు మధుమాలంచ జూనియర్ కాలేజీ. షక్కర్‌నగర్ నిజామాబాదుజిల్లా (ఆంధ్రప్రదేశ్) నుండి పొందవచ్చును

మధుమాలంచ స్కూలు మంచిపేరు గణించిన ఇంగ్లీషు ఉన్నత పాఠశాల.

1969లో — నూటికి నూరుశాతము
1970లో — 87%
1971లో — 96%
1972లో — నూటికి నూరుశాతము ఉత్తీర్ణులైరి.

5¾% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిఋణం 1984

జారీచేయు ధర రూ: 100 శాతం

4-9-1972 తేదీన ప్రారంభం

ఈ ఋణం సమానంగా రు: 20 60 కోట్ల పైకం తరువాత వెంటనే నోటీసు లేకుండాను ముగించబడును మరియు ఎట్టి పరిస్థితిలోను వ్యాపారం ముగిసేతేది 9-9-72 తర్వాత వుండదు.

(ఎ) అహమదాబాద్, బెంగుళూరు, బాంబే (ఫోర్ట్ అండ్ బెకుల్లా) కలకత్తా, హైదరాబాద్ (ఎనెక్స్‌టెన్షింగ్ 6-1-68 సెకెటేరియట్ రోడ్, సికింద్రాబాద్) కాన్పూరు, మదాను, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు (బి) జైపూర్‌లో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్ బ్రాంచ్ (సి) హైదరాబాద్‌లో మినహాయించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచీలు మరియు (డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (సి) బ్రాంచ్ కిందకు రానట్టి ప్రదేశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో దరఖాస్తులు స్వీకరించబడును

పూర్తి వివరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్

రహత్

22, 23, 24 తారీఖులు
ఉదయం 11-30 గం

నేనే మొనగాణ్ణి

తా:-ఎన్.టి. రామారావు, షీలా, రాజబాబు సంధ్యారాణి, రాజనాల, బాలయ్య
త్రి॥ సత్యం తరగతి 60 పై.

సువర్ణ

ప్రత్యేకంగా ఉదయం ఆటలు
నేడు, రేపు, మరియు గురువారం
రోజూ ఉ॥ 11-15 గంటలకు

భార్యా భర్తలు

నరసింహ పింటు తెలుగు
నాగేశ్వరరావు, కృష్ణకుమారి రేలంగి
త్రిలకు ప్రత్యేక పరిమిత సౌకర్యం కలదు
60 పైసలు

5వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నీతి నిజాయితి



వసంత్ అలంకార్
లక్ష్మి సుందర్
వరంగల్ ఖమ్మం
అడ్వాన్సుబుకింగ్ బాక్సాఫీసులో ఉ॥ 11-00 నుండి 1-00 గంట సా॥ 4-00 నుండి 7-00 గంటలు అలంకార్, ఆటలవేళల్లో

నేడే చూడండి

బాలాజీ చిత్రమందిర్
హైదరాబాద్
సత్య-అల్వాల్
రోజూ 2-30, 6-00, 9-30
శ్రీనివాస్-రామచంద్రాపురం
నాగేశ్వర్-కొత్తగూడెం

బాలాజీ-మసీరాబాద్ అప్సర-లాలదర్వాజ
ఉదయం 11-00 గం ఉదయం 11-30 గం.
22, 23, 24 తారీఖులు
మొదటిసారి ఉదయం ఆటలు

అమ్మకోసం

తా॥ కృష్ణ, విజయనిర్మల, కృష్ణంరాజు, దేవి, అంజలి, గుమ్మడి, నాగభూషణం

విజయవంతమైన 15వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30



సెలెక్ట్ అశోక్ రమేష్
టోలిచౌకి మహబూబ్‌నగర్ నిజామాబాద్

విజయవంతమైన 7వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 3-00, 6-30 9-30



వెంకటేశ చిత్రాణి
ఎయిర్ కండిషన్డు, హైదరాబాద్ నిజాంపేట్
రాజరాజేశ్వరి-వరంగల్ అశోక్-నిజామాబాద్

18వ సంయుక్త వారం
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

ప్రభాత్-హైదరాబాద్
దుర్గ వెంకటేశ
వరంగల్ సంగారెడ్డి
కృష్ణమహల్ భాస్కర్
వాగార్థసాగర్ నల్గొండ
అందువరి మార్పు కొత్తరూపం

నేడే చూడండి
సుభాషిణి ఆర్ట్ పిక్చర్స్:

వింత దంపతులు



సంగమ్ కమల్
రోజూ; 2-30, 6-00, 9-30
రీగల్
2-00, 6-30, 9-30
రాజేశ్వర్
2-30, 6-00, 9-30
శ్రీనివాసమహల్-ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్
దిల్షాన్: ఉ॥ 11-00 నుండి 1-00 గంట మినర్వా: ఆటల వేళల్లో.
శ్యామ్: ఉ॥ 11-00 నుండి 1-00 గంట ఆటల వేళల్లో
సుధ: ఉ॥ 11-00 నుండి 1-00 గంట సా॥ 4-00 నుండి 6-00గంటలు

25-8-72 తేదీ శుక్రవారం
ఉ॥ 11.30 గంటలకు గొప్ప విడుదల
బే-ఇమాన్ (మనోజ్‌కుమార్) హైదరాబాద్‌కు వస్తున్నారు
విలేమ్‌నగర్ సమర్పించు

'బే - ఇమాన్'

(ఈస్ట్‌మన్‌కలర్)
నిర్మాత, దర్శకుడు:
సోహన్‌లాల్ కన్వర్
సంగీతం:
శంకర్ జైకిషన్
మనోజ్‌కుమార్, రాఖీ, నాజిమా, స్నేహలత, ప్రేమ్‌చోప్రా, ప్రేమ్‌నాథ్ ప్రాణ్
ఆగస్టు 25 నుండి 27 వరకు రోజూ 4ఆటలు: ఉ॥11-30 3-00 6-15,9-30
దిల్షాద్ శ్యామ్
సుధ మినర్వా

ఆగస్టు 31 వరకు ఒక వారం దిల్షాద్‌లో రోజూ 4 ఆటలు:
ఉ॥ 11-30, 3-00, 6-15, 9-30
—దిల్షాద్‌రతీష్

దీపక్
2వ వారం
రోజూ ఉ॥ 11-30 ఆట
డాక్టర్ చక్రవర్తి
నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి.

కమల్-హైదరాబాద్
22 23, 24 తారీఖులు
ఉదయం 11-15 గం.
రౌడీలకు రౌడీలు
తా: రామకృష్ణ, జ్యోతిలక్ష్మి, విజయలలిత సత్యనారాయణ.

28వ వారం
కమల్ అ.మోహన్ వారి
పాకీజా
(ఈస్ట్‌మన్‌కలర్-సినిమాస్కోప్)
సంగీతం: కె. శే. గులామ్‌మహమద్
అశోకుమార్, మీనాకుమారి, రాజ్‌కుమార్, వీణా
ఆటల సమయాలు: 2-45 6-15, 9-30
లత

5వ సంయుక్త వారం
ఫిలిమ్స్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్
జై జవాన్ జై కిసాన్
తా: జయబాదురి, అనిల్‌చటర్జీ, రేష్మి
రోజూ 3 ఆటలు 3-30, 6-30 9-30
సైరా-లైన్ శ్రీసాయ్
రన్‌వీర్‌కపూర్ అనితా విశాహం 2 రీళ్ళు
మరియు కలి అజ్ బార్ కల
ప్రీమియర్ షో ప్రదర్శించబడుచున్నది

నేడే చూడండి

ఎన్.టి.రామారావు, కాంతారావు, సావిత్రి దేవిక, రాజశ్రీ పద్మనాభం
అప్సర-లాలదర్వాజ
రోజూ: 2-30, 6-15, 9-30

8వ సంయుక్త వారం
ఎవనస్ పిక్చర్స్ సమర్పించు
ఒలింపిక్ పిక్చర్స్
అప్నా దేశ్
(ఈస్ట్‌మన్‌కలర్)

సంగీతం: ఆర్. డి. బర్మన్
రాజేష్‌ఖన్నా, ముంతాజ్, ఓంప్రకాష్ జగ్‌దీప్, మదన్‌పురి, కన్హయ్యలాల్
ఆటల సమయాలు: 2-30, 6-00 9-30
విశ్రాంతి సంగీత్

'భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన సిమ్లా ఒప్పందం'

సోషలిస్టు ఫోరం కన్వీనర్ ఎస్. కె. సిన్హా అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

సిమ్లా ఒప్పందం ప్రపంచ దేశాల దృష్టిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసినదని పార్లమెంటు సభ్యుడు, సోషలిస్టు ఫోరమ్ కన్వీనరు శ్రీ ఎస్. కె. సిన్హా నిన్న ఇక్కడ అన్నారు.

పాక్ అధ్యక్షుడు భుట్టోను చర్చలకు ఒప్పించడంద్వారా ప్రధాని శ్రీమతిఇందిరా సామ్రాజ్యవాదుల పన్నాగాలను భగ్నం చేసారని ఆయన సోషలిస్టు ఫోరమ్ నగర శాఖలో ప్రసంగిస్తూ అన్నారు.

భుట్టో గనుక సిమ్లా ఒప్పందానికి కట్టుబడిఉంటే శాంతియుత సహవాసానికు సౌకర్యమేనని ఆయన అన్నారు.

సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంపట యువకులు జాగ్రత్తగా ఉండాలని సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎస్ కమాల్‌అలీ అన్నారు.

హుజూరాబాద్‌లో రెడ్‌క్రాస్ సొసైటి భవన ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, ఆగస్టు 21

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో 22 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి భవనానికి ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.వి సుబ్బయ్యన్ ప్రారంభోత్సవం చేసారు.

తక్కువ వ్యవధిలో భవన నిర్మాణం పూర్తి చేసినందుకు జిల్లా రెవిన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి, హుజూరాబాద్ తహసీల్దార్ ప్రభృతులు కృషిని ప్రారంభోపన్యాసంలో జిలా కలెక్టర్ శ్రీ సుబ్బయ్యన్ అభినందించారు హుజూరాబాద్‌లోని రెడ్ క్రాస్ సొసైటీలాగ జిల్లాలోని ఇతర శాఖలకు మార్గదర్శకంకావాలని ఆయన తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.

రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ హనుమంతరెడ్డి, కరీంనగర్‌శాఖ అధ్యక్షుడు శ్రీ కె సత్యనారాయణ మొదలైన వారు పసంగించారు.

సొసైటీశాఖ సాధించిన ప్రగతిని తహసీల్దార్, సొసైటి కార్యదర్శి శ్రీ వి. దయాకర్‌రావు సమర్పించిన నివేదికలో వివరించారు.

నాటకరచన తరగతులు ప్రారంభం

హైదరాబాద్ ఆగస్టు 21

ఆంధ్రవిశ్వకళాపరిషత్ నిర్వహించే నాటక రచనా తరగతులకు వై ఎం సి ఎలో మార్కెటింగ్ శాఖముఖ్య శ్రీ డి మునిస్వామి ప్రారంభోత్సవం చేశారు చేనేత శాఖ డైరెక్టర్ శ్రీ మాలకొండయ్య అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో జరిగిన ఏకపాత్రాభినయం పోటీలో తుర్యోధన పాత్రధారి శ్రీ పి రాజగోపాలరావుకు 116 రూపాయల ప్రథమబహుమతి, దొంగసొత్తు పాత్రధారి శ్రీ కరళ్ళదరావుకు 58 రూపాయల ద్వితీయబహుమతి, గిరీశంపాత్రధారి శ్రీ యస్ వి డి శర్మకు ప్రోత్సాహక బహుమతి ఇచ్చారు శ్రీ బాలముకుందరెడ్డి బహుమతి ప్రదానం చేశారు శ్రీ రామ్‌సింగ్ అగర్వాల్ విరాళమిచ్చారు

కొంరెడ్డిపల్లిలో విద్యుచ్ఛక్తి సరఫరా కై ప్రభుత్వానికి విజ్ఞప్తి

వర్గి, ఆగస్టు 21

వర్గి పంచాయతీసమితికి చెందిన కొంరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ప్రాథమిక పాఠశాల భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె. జగన్మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసారు.

శాసన సభ్యుడు శ్రీ కె రాంరెడ్డి పంచాయతీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

అంతకుముందు గ్రామ సర్పంచ్ శ్రీ అనంతరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు చేయాలనీ, కరువు పరిస్థితులలో దెబ్బతిన్న గ్రామ ప్రజలకు సహాయకార్యాలు కలుగజేయాలనీ గ్రామసర్పంచ్ శ్రీ అనంతరెడ్డి తదితరులు వినిపించిన వాస్తవ నివేదికలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

కొత్త దుకాణాలు ప్రారంభించి కరువు పరిస్థితులను ఎదుర్కొడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని అధ్యక్షోపన్యాసంలో శ్రీ జగన్మోహన్‌రెడ్డి వెల్లడించారు.

సొంతిక సంఘేమళాకు 40 మంది హరిజనులకు గృహనిర్మాణ సహాయానికి మంజూరుచేసిన మొత్తాన్ని శాసనసభ్యుడు శ్రీ కె. కొంరెడ్డి పంచిపెట్టారు, సమావేశంలో బి డి వో శ్రీ శివన్‌కుమార్ మరూర్ పాల్గొన్నారు.

కరువు నివారణ పరిస్థితులను ఎదుర్కొడానికై ప్రతిగ్రామానికీ వెళ్లి గ్రామస్థులకు ఉద్బోధించవలసినదిగా బి డి వోను శాసన సభ్యుడు శ్రీ శివన్‌కుమార్ మరూర్ కోరారు

గ్రామసర్పంచ్ శ్రీ అనంతరెడ్డి వందన సమర్పణచేసారు.

ఆతర్వాత వర్గిపంచాయతీ సమితిలోని కొన్ని గ్రామాలను సమితి అధ్యక్షుడు శ్రీ జగన్మోహన్‌రెడ్డి సందర్శించారు బి డి వో సమితి సిబ్బంది ఆయన వెంటఉన్నారు.

Prabhat

ఆగస్టు 22 23, 24 తేదీలు
దొంగరాముడు
ఎ నాగేశ్వరరావు సావిత్రి, జగ్గయ్య
జమున రేలంగి

సాగర్-హైదరాబాద్
రోజూ ఉదయం 10-30 ఆట
చందమామ పిలిమ్స్
దొరికితే దొంగలు
ఎన్ టి. రామారావు, జమున, కాంతారావు

ప్రకాష్-మంగళ్‌హాట్
22, 23, 24 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
దొంగల్లో దొర
సోబిలి-మలేషియా
22, 23, 24 తారీఖులు
ఉదయం 12-00 గం.
పెళ్ళికాని పిల్లలు

సుధ-లాలిబండ
22, 23, 24 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
వరలక్ష్మీవ్రతం
తా:-కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల

ప్రైవేటుగా పరీక్షకువెళ్ళండి
7వ తరగతి కామన్ పరీక్ష 78
ఎస్. ఎస్. సి 78
అర్హతగల బాల బాలికలు తమకు వర్తించే తరగతులకు:
బాచ్ వేళలు:
ఉ॥ 7-00 నుండి 9-00 గంటలు
ఉ॥ 10-00 నుండి 1-00 గంట
సా॥ 2-00 నుండి 5-00 గంటలు
సా॥ 6-30 నుండి 9-00 గంటలు
రా॥ 10-30 నుండి 00-30 గంటలు
వివరాలకు సంప్రదించండి:
నేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్
బాటాకంపెని ప్రక్కన పేదపైన
చిక్కడపల్లి మెయిన్‌రోడ్
హైదరాబాద్-20

శ్రీరామచంద్ర జూనియర్ కాలేజి
(తిలింగ విద్యాసమితివారిచే నిర్వహణ)
న్యూ నలకుంట, హైదరాబాద్-44
జూనియర్ ఇంటర్మీడియెట్ (ఆర్ట్స్, సైన్సు, కామర్సు)లో చేరదలచినవారి నుంచి దరఖాస్తులు తీసుకోబడును దరఖాస్తు పారాలను శ్రీరామాలయం అవరణ, న్యూ నలకుంట, హైదరాబాద్-44 విద్యానగర్‌లోవున్న కాలేజి కార్యాలయం నుంచి ఉదయం 10 మొదలు 4 గంటలమధ్య హిందీ ఆర్ట్స్ కాలేజి, యూనివర్సిటి రోడ్‌లో వున్న కార్యాలయంనుంచి మ. 4-30 నుంచి 6-30 గంటలమధ్య అన్ని రోజులలో పొందవచ్చును
ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను మేనేజమెంటు ఇస్తుంది.
సెక్రెటరీ

హైదరాబాద్ పిలుపు
కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మ



వైద్య వాచస్పతిని సంప్రదించండి;
గుండె నొప్పి, ఇన్‌సానిటీ, పిన్నులా, నరములబలహీనత, హిస్టీరియా, ఆస్తమా, మలబద్ధకం, చక్కెర వ్యాధి, పైల్స్, రక్తం చెడిపోవుట, లుకోడెర్మ, సినస్ వ్యాధులకు మరియు ఇతర అనేక దీర్ఘవ్యాధులకు.
హైదరాబాద్:
ఆగస్టు 26, 27తేదీలు ఉదయం 7-30 నుండి 1-00గంట సా: 4-00 నుండి 7-00 గంటల వరకు
తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. ఫోన్: 40181
పైనపేర్కొన్న కార్యక్రమాన్ని గమనించి, వారి అనుభవంతమైన వైద్యసలహాను పొందండి: కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేసెదరు.
KALPA PHARMACY
Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab)
Grams: KALPAPHAR. Phone: 2401

శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు
తలనొప్పి, ఫ్లూను వెంటనే నిలిపివేయండి!
పంటినొప్పి, ఒళ్లునొప్పులని కూడా వెంటనే పోగొట్టండి!
బజారులోకి తాజాగా వచ్చిన శాలోఫెన్ మాత్రలలోని ఔషధాలు డాక్టర్లు సిఫార్సు చేసేవే.
శాలోఫెన్ ఉన్నంతవరకు బాధ ఉండదు.



FDSAS-1809 TE

దురుసుగా కార్లు నడిపే డ్రైవర్లు చెప్పుచున్నారు వైర్‌ఫోన్ దృఢమైన టైర్



FOCUS G-6 A TL(R)



ఎక్కువసేపు పనిచేసే కొద్దీ, అధిక మరకీ మరియు ఎక్కువ రీట్రెడ్‌లు చేయుంటే, కారే ఆదాయం కోసం మూడంతల అధిక్షమైన నిర్మాణం.

వైర్‌ఫోన్
వైర్‌ఫోన్ మీ సమీపమందగల వైర్‌ఫోన్ డీలరుకు తెలియజేయండి.

విపారసు చేయబడిన వైర్‌ఫోన్ ప్యాసెంజర్ కారు టైర్ ధర్లర ధరలు.

అంబాసిడర్ 6.00-16 రెండు పక్కన 6 ప్లేయర్ రూ. 178-00, 6.00-16 పక్కన 8 ప్లేయర్ రూ. 168-12 ఆస్టిన్ బాక్సీ ప్రెమియర్ 6 00-16 పక్కన 6 ప్లేయర్ రూ. 178.88 ఎపిడర్ 5.20-14 రెండు పక్కన 6 ప్లేయర్ రూ. 162-62 ఎస్టాండర్డ్ 5.60-13 రెండు పక్కన 6 ప్లేయర్ రూ. 167-47; 5.20-13 రెండు పక్కన 6 ప్లేయర్ రూ. 162-77 ఫియట్ 850 6.00-13 ఆరుపక్కన 6 ప్లేయర్ రూ.225-00 (పెట్రోలు కొన్నప్పుడు స్థానిక పన్నులు అదనం)

12వ సంయుక్త వారం

రోజూ 2-15, 6-00, 9-30

సుదర్శన్ ప్యారడైజ్

విజయవంతమైన 38వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2-15, 6-00, 9-30



సాగర్-అబిడ్స్, హైదరాబాద్

దిగ్విజయమైన 19వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30



శాంతి-ఏయిరీ కూల్డు హైదరాబాద్ కృష్ణ-నల్లగొండ

తీరందాజ్-కరీంనగర్

నేడే చూడండి! నేడే చూడండి!!

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30



దీపక్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

ప్రభాత్-ఖమ్మం

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry.

ఢిల్లీ ప్రాంతంలో ఆత్మహత్యల కారణాలపై పరిశోధన

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

అవివాహితులకన్నా వివాహిత స్త్రీలు ఎక్కువగా ఆత్మహత్యలకు సిద్ధపడినట్లు ఢిల్లీకేంద్రం ప్రాంతంలో జరిగిన పరిశీలనలో వెల్లడైంది అవుతున్నది

పురుషులలో పెండ్లి అయినవారికన్నా కానివారే ఆత్మహత్యలకు సిద్ధపడినట్లు స్పష్టమైంది

ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోషలిజర్క్‌లో పరిశోధకునిగా పనిచేసే ఆర్ ఎం. వర్మ 849 ఆత్మహత్యలకు సంబంధించిన పోలీసు రికార్డులను పరిశీలించారు ఇవి 1959 నుండి 1965 మధ్య జరిగినవి ఆత్మహత్యలు చేసుకున్నవారిలో సాధారణంగా మూడు వంతుల మంది 15 నుండి 40 సంవత్సరాల వయస్సు కలవారు

ఆత్మహత్యలు చేసుకున్నవారిలో 359 మంది అనగా 42.05 శాతం 20 నుండి 30 సంవత్సరాల వయస్సువారు

సంతానం లేనికారణంగాను ఒంటి తనాన్ని భరించలేకను కొందరు స్త్రీలు ఆత్మహత్యలు చేసుకున్నారు 139 మంది స్వల్ప సంఘటనలపై ఆత్మహత్యలు చేసుకున్నారు అవమానాలు భరించలేక తమవారిని ఇతరులు లేపితీసుకొని వెళ్ళడంవల్ల న్యాయసంబంధమైన ఇబ్బందులు, వివాహాలు విఫలమైనందువల్ల ఈ ఆత్మహత్యలు జరిగాయి

దీర్ఘవ్యాధులవల్ల 150 మంది ఆత్మహత్యచేసుకున్నారు ఇట్టి వారిలో అధిక భాగం 40 సంవత్సరాల పైబడినవయస్సు కలవారు ఉన్నారు

ఆర్థిక ఇబ్బందులకు తట్టుకొనలేక 84 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు

పురుషులు వివాహం తాగి, రైళ్ళకిందపడి, ఉరి తీసుకొని రివాల్వరుతో కాల్చుకొని, విద్యుత్ ఘాతానికి పాల్పడి, ఎత్తుమీదిను డి కిందికిదూకి ఆత్మహత్యలు చేసుకుంటే స్త్రీలు బట్టలకు నిప్పంటి. చుకొనడం లేక బావులలో దూకడం వల్ల ఆత్మహత్యకు తలపడినారు.

ఆత్మహత్యలు చేసుకున్నవారిలో 60 శాతం మంది విద్యాయోగ్యతలు తెలియరాలేదు

ఆత్మహత్యలు చేసుకున్నవారిలో 68 శాతం పట్టణప్రాంతాల వారున్నారు. ఆత్మహత్య చేసుకున్నవారిలో 80 శాతం హిందువులు 20 శాతం సిక్కులు 2 శాతం ముస్లింలు 1.4 శాతం క్రైస్తవులున్నారు.

ఖమ్మంలో జూనియర్ కాలేజి స్థాపనకై కలెక్టరుకు విజ్ఞప్తి

ఖమ్మం, ఆగస్టు 21 (పి టి ఐ)

ఖమ్మం కళాశాలలో ప్రవేశానికై దరఖాస్తులు పెట్టుకున్న 5 వందల మంది విద్యార్థులకై ఒక జూనియర్ కాలేజీని ప్రారంభించాలని విద్యార్థుల కార్యాచరణ సంఘం జిల్లాకలెక్టరుకు విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుతం ఖమ్మంలో ఉన్న ఆర్ట్స్ సైన్స్ కాలేజీ తన విద్యార్థులందరికీ ప్రవేశావకాశాన్ని కలుగ జేయలేకపోతున్నదని వారు మెమొరాండంలో తెలియజేశారు.

భారతియ హరిజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి వి ఎస్ స్వామికి అయిన సంఘటనకుగాను వి సి సి అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ స్వర్ణపతకాన్ని 100 రూపాయల నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం ఇందుకు సంబంధించిన సభ 18వ తేదీనాడు టోయిన్‌పల్లి సంజీవయ్యనగర్‌లో జరిగింది.

రజతోత్సవాలకు గుర్తుగా ఐదువేల 'జయంతి గ్రామాల' నిర్మాణం

ప్రతి రాష్ట్ర రాజధానిలో 'భారత భవన్' ఏర్పాటుకు చర్యలు

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్. ఐ) స్వాతంత్ర్య రజతోత్సవాలసందర్భంగా దేశంలోని ఖాకులలో ఒక్కొక్కటి వంతున మొత్తం ఐదువేల 'జయంతి గ్రామాల'ను నిర్మిస్తారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానగల రజతోత్సవాల జాతీయ సంఘం దీనికి సంబంధించిన కార్యక్రమానికి తుది మెరుగులు దిద్దినది.

ఒక్కొక్క 'జయంతి గ్రామం'లో కనీసం వంద హరిజన గృహాలు ప్రాథమిక పాఠశాల, మరుగు దొడ్డు నిర్మించడమే కాకుండా, మంచినీరు, విద్యుచ్ఛక్తి సరఫరా సదుపాయాలు కల్పిస్తారు.

ఖాకులు, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే ఈ పథకానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.

మహాత్మాగాంధి జవహర్‌లాల్ నెహ్రూ ఉపదేశాలు ఉల్లేఖించిన కీలక విలువలను ఈ గ్రామాలలో ప్రతిష్ఠ చేస్తారు

వచ్చే సంవత్సరం ఆగస్టు 14వ తేదీ నాటికల్లా ఈ పథకాన్ని అమలుపరుస్తారు

విస్తృతంగా ఏకత్వం సాధించడానికి వీలుగా రాజధానిలో 'భారత భవన్'ను నిర్మిస్తారు వివిధ భారతీయభాషలలో వెలువడిన పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, యువకళాకారులు, కవులు కలుసుకోవడానికి వీలైన హాలు దీనిలో ఉంటాయి ఇలాంటి భవనాలను ప్రతిరాష్ట్ర రాజధానిలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోనూ నిర్మిస్తారు పుస్తకాలేకాకుండా వీటిలో చిత్రాలు రాయుచిత్రాలు, గ్రామఫోను రికార్డులు కూడా ఉంటాయి

వివిధ పాఠ్యాంశ సంగీతానికి సంబంధించిన రికార్డులను అతాశాజీకరణ చేస్తారు వీడియోస్ డిస్కులు కూడా కొనుగోలు చేస్తారు సోహిత్య అకాడమి నేషనల్ బుక్ ట్రస్ట్, లలితకళాఅకాడమీ సి.ఎస్.ఐ.ఆర్; ఐ.సి.ఎ.ఆర్. వంటి కేంద్ర సంస్థలుకూడా వీటికి తమ ప్రచురణలను బహూకరిస్తాయి.

యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం సహాయానికై రిటైర్డ్ టీచర్ల ఎంపిక

న్యూఢిల్లీ, ఆగస్టు 21

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం పదవీ విరమణ చేసిన అధ్యాపకుల అనుభవం, పరిజ్ఞానం విద్యాబోధన, పరిశోధన రంగాలలో వినియోగం అయ్యేలా చెయ్యడానికి ఉద్దేశించిన పథకం కింద 22 గురు అధ్యాపకులను ఎన్నిక చేసింది. వీరికి సాలుకు (1972-73) లో 6000 రూపాయిల చొప్పున ప్రతిఫలం. వారు నిర్వహించే కృషికి సంబంధించి అయ్యే ఖర్చులు భరించడానికి మరో వెయ్యి రూపాయిలు ఇస్తారు వీరిలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన డా రామనిరంజన్ పాండే (హిందీ) గుంటూరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం తాలూకు పట్టభద్రదానం తర తరగతుల నిర్వహణ కేంద్రానికిచెందిన శ్రీ ఓ ఎస్ శాస్త్రి (తెలుగు) ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డా జె వెంకటేశ్వరు (వృక్షశాస్త్రం) కూడా ఉన్నారు

ఎగ్జిబిషన్ క్లబ్‌లో పాశ్చాత్య కృష్ణభక్తుల బృందం భజనలు

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

వివిధ దేశాలలో కృష్ణభక్తి ప్రచారం చేస్తున్నవర్గం నేటినుండి ఎగ్జిబిషన్ క్లబ్‌లో భజనలు, సంకీర్తనలు, చలనచిత్ర ప్రదర్శనలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 22వ తేదీవరకు సాగుతాయి. కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది

22వ తేదీన వీరు దాల్మినార్ నుండి ఎగ్జిబిషన్ మైదానంవరకు ఊరేగింపుతో వస్తారు

28, 29వ తేదీలలో ఉస్మానియా కామర్స్ ఎమ్.లిట్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 21

1971వ సంవత్సరంలో కామర్స్ ఎమ్ లిట్‌లో చేరిన విద్యార్థుల పరీక్షలు ఈ నెల 28 29 తేదీలలోజరుగుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోల్ ఒక ప్రకటనలో తెలియజేసారు ఈ విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్లు విశ్వ విద్యాలయ కామర్స్ విభాగంనుండిపొందవచ్చు.

చైనా ప్రస్తుత జనాభా 70 కోట్లు

పెకింగ్, ఆగస్టు 21 (యు.ఎన్ ఐ)

ప్రపంచంలో అత్యధిక జనసమ్మర్దం గల చైనా జనాభా 69 కోట్ల 76 లక్షలు.

పెకింగ్‌లో ఈ మధ్య అధికారికంగా పచురించిన ఒక అట్లాస్‌లో ఈవివరం లివివ్బడ్డ డి పి ఎ వార్తా సంస్థ ఉదహరించినది

తైవాన్‌తోసహా మొత్తం 30 రాష్ట్రాలలో జపాన్ జనాభా అధికంగా (ఆరుకోట్ల 60 లక్షలు) ఉంది.

పెకింగ్ జనాభా 75 లక్షలు చైనాలో అతి పెద్ద పట్టణమైన షాంగాయ్ జనాభా కోటి ఎనిమిది లక్షలు

చైనా జనాభా విషయంలో విదేశాంతరాలకంటె ఇవి తక్కువగా ఉన్నాయి

కలుసు

22 23,24 తారీఖులు

ఉదయం 11-30 గం

కాళహస్తిమాహాత్మ్యం

తా: మాలతి, రాజమణిలోపన జుపేంద్ర మణి, పద్మనాభం.లింగమూర్తి ఎ.వి సుబ్బారావు

సంగం-ఎయిర్ కండిషన్డు హైదరాబాద్

22, 23, 24 తారీఖులు

ఉదయం 11-30 గం.

అప్పుచేసి పప్పుకూడు

తా -ఎస్ టి రామారావు. ఎమున,సావిత్రి జగ్గయ్య. గిరిజ రేలంగి. ఎస్ వి రంగారావు

రేటు: కూ. 2-10, 1-60, 1-10, 0-60

స్త్రీలకు ప్రత్యేక తరగతి 60 పై

శుక్రవారం 25వ తేదీన గొప్ప విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

శుక్ర, శని, ఆదివారములలో రోజూ 4 ఆటలు:



దీపక్ హైదరాబాద్ రీగల్ ఖైరతాబాద్ అంజలి సికింద్రాబాద్

వెంకటలక్ష్మి-ఖమ్మం రామా-వరంగల్

శనివారం 26వ తేదీ బ్రహ్మాండమైన విడుదల

ఉదయం 11 గంటల ఆటతో ప్రారంభం

శని, ఆదివారములు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00 9-30



సాగర్-అబిడ్స్, హైదరాబాద్ కమల్-హైదరాబాద్ చిత్రాంజలి-సికింద్రాబాద్

నవీన్-వరంగల్ అశోక్-నిజామాబాద్ రాఘవమహల్-ఖమ్మం

——అడ్వాన్స్ బుకింగ్——

"సాగర్" "కమల్"లో రోజూ ఉ॥ 11గంటల నుండి మ॥ 1గంట వరకు పై తరగతికికలదు.

"చిత్రాంజలి"లో ఆటల సమయాలలో కలదు.

ఆకాశవాణి

23-8-1972 బుధవారం

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గానసుధ 8-00 హిందీలో వార్తలు 8-10ఆంగ్లంలో వార్తలు 8-20 ఎం. అంజని 9-00 ప్రసారసమాప్తి

ప్రసారము 2

మ॥ 12-05 ఎం. అంజని 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-30 మహిళాసమాజం 1-59 వాతావరణ సూచన 2-00 ఆంగ్లములో వార్తలు 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 టి. రామానుజాచారి 5-55 సుఖసంసారం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 కార్యక్రమవిశేషాలు 6-30 గ్రామసీమలు 6-55 సేద్య సమాచారం 7-00 అనగ అనగ: కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇలా వాకిలి 7-30 చిత్రసీమ 7-45 పరలోకంలో పంచాయతీ నాటిక 8-15 ఆంధ్రకేసరి 8-45 వి.సరస్వతి: వీణ 8-45 హిందీలో వార్తలు (కడప మాతమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఎస్ ఎన్.బాలసుబ్రహ్మణ్యశర్మ 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 హిందూస్తానీ సంగీతం 7-30పిల్లిగానే 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 పిల్లిగానే 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 2-00 శాస్త్రీయ సంగీత 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్లిగానే 2-30 శాస్త్రీయసంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5-30 హిందూస్తానీ సంగీతం 5-45 పిల్లిగానే 6-05 హిందీలో వార్తలు 6-10 ఉర్దూలో కదంబ కార్యక్రమము 7-00 హిందీలో వార్తలు 7-02 కార్యక్రమావళి 7-50 మీరు చదివారా? మీకు తెలుసునా? 8-00 హిందీలో వార్తలు 8-02 కార్యక్రమ వివరణ 8-05 కన్నడ కార్యక్రమము 8-45 హిందీలో వార్తలు 9-00 నైరంగ్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుబద్ధ సంగీత 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

లింగగూడెం సర్పంచ్‌పై దౌర్జన్యం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 21

కొత్తగూడెం పంచాయతీసమితికి చెందిన లింగగూడెం గ్రామసర్పంచ్ శ్రీ వీటుకూరి రామకోటయ్యపై ఒక వర్గానికి చెందిన కొంతమంది దౌర్జన్యం జరిపినట్టు సమాచారం అందినది.

శ్రీ రామకోటయ్య, కొత్తగూడెం పట్టణానికి సమితి కార్యాలయంలో పనిమీదవచ్చి తిరిగి బస్సులోవెళుతూండగా, ఎర్రగుంటస్టేజి వద్ద ఆయనను బస్సులోనుండిలాగి కొట్టినట్టుగా తెలుపుతున్నారు.

దౌర్జన్యసంఘటన సమాచారం తెలియగానే కానసభ్యులు శ్రీ చేకూరి కాశయ్య, కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ అన్న సముద్రం సీతారామారావు లింగగూడెంవెళి శ్రీ రామకోటయ్యను పరామర్శించారు.

కాగా ఇటీవల సమితి ఎన్నికలలో ఓడిపోయామనే నిరాశా, నిస్పృహలతోను, అక్కసుతోను దౌర్జన్యసంఘటనలకు, పత్యర్థివర్గంవారు పూనుకోవడం సహింపరాదని సమితి అధ్యక్షులు శ్రీ బి. సీతారామారావు అన్నారు.